WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టె ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 264 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 04 అక్టోబర్ 2025 | వెల : 2-00



## ప్రపంచపటం నుంచి తుడిచేస్తాం

- పాకిస్థాన్‌కు ఆర్మీ చీఫ్ హెచ్చరిక
- ఆపరేషన్ సిందూర్ రెండో దశ ఎంతో దూరంలో లేదు
- అది 1.0లా ఉండదు
- భౌగోళిక పటంలో తన దేశం ఉండాలా వద్దా అనేది పాక్ నిర్ణయించుకోవాల్సి వస్తుంది.
- ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం సిద్ధంగా ఉండాలి

3



2

## ఏ క్షణంలోనైనా షెడ్యూల్

- బిహార్ పర్యటనకు ఎన్నికల అధికారులు..
- ఎన్నికల అధికారుల పర్యటన పూర్తయ్యాక ఏ క్షణంలోనైనా బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడే అవకాశం
- 243 స్థానాలు కలిగిన బిహార్ అసెంబ్లీకి గడువు 2025 నవంబర్ 22తో ముగియనుంది
- ఆ గడువులోగా కొత్త ప్రభుత్వం కొలువుదీరాల్సి ఉంటుంది.

# ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సిన బాధ్యత మంత్రులదే



- కట్టు తప్పుతున్న ఎమ్మెల్యేలతో మాట్లాడండి.. తప్పొప్పులు వారికి తెలియజేయండి
- అయినా వినకుంటే నాకు చెప్పండి.. అసెంబ్లీలో కొందరి తీరు బాలేదు
- సభలో ఏం మాట్లాడాలో ఎమ్మెల్యేలకు చెప్పాల్సిన బాధ్యత మీదే
- ఇన్‌చార్జి మంత్రులకు సీఎం స్పష్టీకరణ.. శాఖాపరంగా విమర్శలకు తావివ్వొద్దు
- విమర్శలొస్తే వెంటనే స్పందించండి.. మంత్రులకు చంద్రబాబు నిర్దేశం

అమరావతి, స్వర్ణసాగరం

అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేల తీరు ఏమీ బాగోలేదని, వారిని అసెంబ్లీ లోపలా బయటా కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రిమండలి సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. క్యాబినెట్ సమావేశం అనంతరం పలు అంశాలపై మంత్రులతో సీఎం మాట్లాడారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఇన్‌చార్జి మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. "ఇన్‌చార్జి మంత్రులు తమ పరిధిలోని ఎమ్మెల్యేలను నియంత్రించాలి. వారు చేస్తున్న తప్పొప్పులను వారికి తెలియజేసి సరిచేసుకోవాలని కోరాలి. అప్పటికీ వినకుంటే నా దృష్టిలో పెట్టాలి. ఇదంతా ఇన్‌చార్జి మంత్రులే బాధ్యతగా చేయాలి" అని సీఎం వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల్లో కొందరు ఎమ్మెల్యేలు ఉద్దేశపూర్వకంగానో, మరే కారణంతోనో పార్టీ నిర్దేశించిన గీత దాటారని, ఇది ముమ్మందు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఇన్‌చార్జి మంత్రులను కోరారు. అసెంబ్లీ జరిగే సమయంలో ఎమ్మెల్యేలకు ఏం మాట్లాడాలో.. ఏం మాట్లాడకూడదో చెప్పాలని సీఎం సూచించారు. ఇన్‌చార్జి మంత్రులు తమ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేలతో తరచూ మాట్లాడుతూ, రాజకీయంగా సమన్వయం చేసుకుంటూ వారికి సరైన మార్గని ర్దేశం చేయాలని సూచించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలకూ అవకాశం ఇవ్వకుండా మంత్రులు పనిచేయాలని, ఒకవేళ ఏదైనా విమర్శ వచ్చినా వెంటనే స్పందించాలని కోరారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం చూపినా అందరం నష్టపోతామని చంద్రబాబు అన్నారు. చరిత్రలో

## అమరావతి కోసం ఎస్పీవీ

### రాజధానిలో భూసేకరణ నోటిఫికేషన్ నుంచి 343.36 ఎకరాల భూమి మినహాయింపు

స్వర్ణసాగరం అమరావతి

రాజధాని అమరావతిలో పనుల వేగవంతంకోసం, ప్రత్యేక ప్రాజెక్టుల అమలుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్‌ను (ఎస్పీవీ) ఏర్పాటుచేస్తూ రాష్ట్ర మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీ చట్టం కింద దీనిని ఏర్పాటుచేస్తారు. అలాగే, గతంలో భూసేకరణ నోటిఫికేషన్ నుంచి 343.36ఎకరాల భూమిని - మిగతా3లో



2

## రెండేళ్ల జీతమిచ్చి.. ఉద్యోగుల తొలగింపు

దేశంలోనే అతి పెద్ద ఐటీ దిగ్గజం టీసీఎసలో లే ఆఫ్‌లు

ఉద్యోగులు సంస్థలో పనిచేసిన కాలాన్ని బట్టి తొలగింపు ప్యాకేజీగా ఆర్నెల్ల నుంచి రెండేళ్ల వేతనం

## ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పరీక్షలు

- మార్చి 24 వరకు ఉ.9 గంటల నుంచి మ.12 వరకు పరీక్షలు
- షెడ్యూల్ విడుదల చేసిన ఇంటర్ విద్యా మండలి
- ఈనెల 10 వరకు ఫీజు చెల్లింపునకు అవకాశం





## చిన్నారులకు దగ్గుమందు వాడకండి

- 2 ఏళ్ల లోపు పిల్లలకు దగ్గు సిరప్ ఇవ్వొద్దు
- ఈ వయస్సులో శరీరం మందుల ప్రభావానికి అధికంగా స్పందించవచ్చు.
- 5 ఏళ్ల లోపు పిల్లలకు దగ్గు మందులు సిఫార్సు చేయరాదు
- దగ్గుమందు వికటించి 11 మంది చిన్నారుల వరకూ మృత్యువాత

2

# ఉత్తరాంధ్ర అతలాకుతలం

- తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఎడతెగని వర్షాలు
- చివురుటాకులా వణికిన శ్రీకాకుళం, విజయనగరం
- ఈ రెండు జిల్లాల్లో ఈదురుగాలులతో భారీ వర్షాలు
- అంధకారంలో గ్రామాలు.. నీట మునిగిన పొలాలు
- విశాఖ సహా పలుచోట్ల నేలకొరిగిన చెట్లు, స్తంభాలు
- వేర్వేరుచోట్ల గోడకూలి వృద్ధ దంపతులు సహా ముగ్గురి దుర్మరణం



అమరావతి, స్వర్ణసాగరం

తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర వణికింది...! ఎడతెరిపి లేని భారీ వర్షంతో తడిసి ముద్దయింది...! మరీ ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా అతలాకుతలమైంది...! విజయనగరం విలవిల్లాడింది...! విశాఖపట్నంలోనూ తీవ్రత కనిపించింది..! ఏకధాటిగా కురిసిన వానకు నదులు, వాగులు పొంగి ప్రవహించాయి...! గంటకు 60%–%70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయడంతో అనేకచోట్ల చెట్లు రోడ్లపై కూలిపోయాయి. వేలాది ఎకరాల్లో పంట పొలాలు మునగడంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. కాగా, వేర్వేరు ఘటనల్లో గోడకూలి వృద్ధ దంపతులు సహా ముగ్గురు మృతిచెందారు. నది ప్రవాహంలో ఓ యువకుడు గల్లంతయ్యాడు. రికార్డు స్థాయిలో 18.03 సెంటీమీటర్ల వర్షం కురవడంతో - మిగతా3లో

## వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా కొడవలూరు భక్తవత్సలరెడ్డి

స్వర్ణసాగరం, వాకాడు :

మండల పరిధిలోని బాలిరెడ్డిపాళెంకు చెందిన వైసీపీ సీనియర్ నేత కొడవలూరు భక్తవత్సలరెడ్డికి వైస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా (ఎస్ఈసీ) ఎంపిక చేస్తూ, శుక్రవారం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. దీంతో బాలిరెడ్డిపాళెంలోని భక్తవత్సలరెడ్డి నివాసంలో వైసీపీ మండల అధ్యక్షుడు ఏనుగు సుధాకర్ నాయుడు వాకాడు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎండోమెంట్ మాజీ చైర్మన్ గూడూరు వెంకటేశ్వర్ రెడ్డి, పెంచల్ రెడ్డి, ఎల్లంటి భాస్కర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వైకాపా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు సుమంత్ తదితరులు ఆయనకు శ్యాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ, ముందు గా మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని, పార్టీ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ నియామకం ద్వారా వాకాడు మండలం, తిరుపతి జిల్లా వైసీపీకి బలం మరింత పెరుగుతుందని, రాష్ట్రస్థాయి నాయకత్వంలో భక్తవత్సల రెడ్డి పాత్ర కీలకమవుతుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ముంచుకొస్తున్న 'శక్తి'.. అరేబియా తీరంలో తుపాను ముప్పు



ఇంటర్నెట్‌డెస్క్: దేశ పశ్చిమ తీరంలో 'సైక్లోన్ శక్తి' ముంచుకొస్తోంది ఈ ఏడాది అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడనుందని భారత వాతావరణశాఖ శుక్రవారం వెల్లడించింది. ద్వారకకు నైరుతి దిశగా 240 కి.మీ , పోర్‌బందర్‌కు పశ్చిమం వైపు 270 కి.మీ దూరంలో అరేబియా సముద్రం (%ూతీఖఎఖుఅ రాఖు%)లో ఈ అల్పపీడనం ఏర్పడింది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12కి.మీ. వేగంతో పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. మరో మూడుగంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారవచ్చని అంచనా వేసింది. ఈ తుపానుకు 'శక్తి' అని పేరు పెట్టారు.

ప్రపంచ వాతావరణ సంస్థ ఆదేశాల ప్రకారం హిందూ మహాసముద్రం తీరప్రాంతంగా కలిగిన 13 దేశాలు తుపాను పేర్లను నిర్ణయిస్తాయి. భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మియన్మార్, ఒమన్, పాకిస్థాన్, ఖతార్, సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యూఏఈ, యెమెన్ ఆ దేశాలు. కొన్ని తుపానుల ప్రభావం వారం కన్నా ఎక్కువ రోజులు ఉంటుంది. అదే సమయంలో మరో తుపాను వస్తే ఎలా అని ఆలోచించి వాటికి పేర్లు పెట్టడం ప్రారంభించారు. ఈ సారి శక్తిపేరును శ్రీలంక పెట్టింది. ఒక్కో తుపానుకు ఒక్కో పేరు పెడితే డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు, మీడియాకు, సాధారణ ప్రజలకు ఇది ఫలానా తుపాను అని గుర్తుండిపోతుంది. అంతేకాకుండా ఆ పేరుతో ప్రజలను అప్రమత్తం చేసే అవకాశం ఉంటుంది. ఈ పేర్లు వీలయినంత చిన్నగా.. సులభంగా పలికే విధంగా ఉండాలనే నిబంధన ఉంది.

**ఎవరు నిర్ణయిస్తారంటే..?**

ప్రపంచ వ్యాప్తంగా ఆరు ప్రాంతీయ ప్రత్యేక వాతావరణ కేంద్రాలు, నాలుగు ప్రాంతీయ ఉష్ణమండల తుపాను హెచ్చరిక కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాలు తుపానుల గురించి సలహాలు, సమాచారం ఇస్తుంటాయి. అలాగే వాటికి పేర్లు పెడుతుంటాయి. ఆరు ప్రాంతీయ ప్రత్యేక వాతావరణ కేంద్రాల్లో భారత వాతావరణశాఖ ఒకటిగా పనిచేస్తోంది. ఇది ఉత్తర హిందూ మహా సముద్రంపై గరిష్ఠంగా గంటకు 60 కిలోమీటర్ల ఉపరితల వేగంతో గాలులు వీచే తుపాన్లకు పేర్లు పెడుతుంది. అక్షర క్రమం ఆధారంగా ఒక్కో దేశం ఓ తుపానుకు పేరును సూచిస్తుంది. ప్రతి సారి ఆ పేరు కొత్తగా.. మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలి. పేరు 8 అక్షరాలకు మించరాదు. అది ఏ సభ్య దేశానికీ అభ్యంతరకరంగా ఉండకూడదు. ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు.

## విధుల్లో అలసత్వం తగదు


### - ఎంపీడీవో సాయి ప్రసాద్



స్వర్ణసాగరం, వాకాడు :

సచివాలయ ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని వాకాడు ఎంపీడీవో ఎం. సాయి ప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన కొండాపురం సచివాలయాన్ని ఆకశ్మిక తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. కొందరు సిబ్బంది రిజిస్టర్‌లో సంతకాలు చేయకుండా సర్వేల పేరిట విధులకు హాజరుకావడంలేదని గుర్తించి వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉద్యోగులు తప్పనిసరిగా రిజిష్టర్‌లో సంతకాలు చేసి, మూవ్‌మెంట్ రాయాలని సందంర్భంగా ఆయన సిబ్బందిని హెచ్చరించారు. తనిఖీలో పంచాయతీ కార్యదర్శి శిరీష, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలమేడు వైభవంగా చెన్నకేశవస్వామి మహా కుంభాభిషేకం



స్వర్ణసాగరం, వాకాడు :

మండల పరిధిలోని వాలమేడులో భూమి నీలాసమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధారణ, అష్టబంధనం, మహా కుంభాభిషేక మహోత్సవం మండల జడ్పీటీసీ రౌతు రామకృష్ణ ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతోంది. శుక్రవారం ఉదయం 9:15 నుంచి 10:15 గంటల వరకు అభిజిత్‌లగ్నంలో మహాకుంభాభిషేకం మంత్రోశ్ఛరణల నడుమ జరిగింది. ఉత్సవాలు అక్టోబర్ 1న బుధవారం సాయంత్రం 5గంటలకు కలశ మంత్రం, మృత్సంగ్రహణం, అంకురార్పణం, సోమకుంభాభిషేకం, పూర్ణాహుతితో ప్రారంభమయ్యాయి. రెండో రోజు గురువారం ఉదయం 7 గంటలకు పుష్పాలంకరణ, బాణసంచా వేడుకలు, మేళతాళాలతో నూతన విగ్రహాల గ్రామోత్సవం ఘనంగా జరిగింది. 9 గంటలకు మహాసంకల్పం, రక్షా బంధనం, కుంభప్రతిష్ఠ, లక్ష్మీనరసింహ మహాసుదర్శన చెన్నకేశవస్వామి హోమం, పూర్ణాహుతి, నైవేద్యం, హారతి జరిగాయి. మధ్యాహ్నం 12:30 గంటలకు విగ్రహప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, దంపతుల పూజలు ఆచరించారు.

# ప్రపంచపటం నుంచి తుడిచేస్తాం

న్యూఢిల్లీ/భుజ్

ఉగ్రవాదానికి ఊతమిచ్చే చర్యలను నిలిపివేయకపోతే ప్రపంచపటం నుంచి తుడిచేస్తామంటూ దాయాది పాక్‌ను ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. రాజస్థాన్‌లోని అనూపగఢ్‌లోని సైనిక పోస్టును శుక్రవారం ఆయన సందర్శించారు. 'ఈసారి వెనక్కి తగ్గేది లేదు. ఆపరేషన్ సిందూర్ రెండో దశ ఎంతో దూరంలో లేదు. అది 1.0లా ఉండదు. భౌగోళిక పటంలో తన దేశం ఉండాలా వద్దా అనేది పాక్ నిర్ణయించుకోవాల్సి వస్తుంది. ఒకవేళ భౌతికంగా అస్తిత్వంలో ఉండాలనుకుంటే రాజ్య ప్రోత్సాహిత ఉగ్రవాదాన్ని తక్షణం కట్టిపెట్టాలి' అని స్పష్టం చేశారు. భగవంతుడు కోరుకుంటే త్వరలోనే ఆ 'అవకాశం' వస్తుందంటూ... ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం సిద్ధంగా ఉండాలని సైనికులను ఆయన కోరారు.

**ఖబడ్దార్: రాజ్‌నాథ్ సింగ్**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గురువారం గుజరాత్‌లోని భుజ్ సరిహద్దు ప్రాంతంలో సైనికులతో కలిసి దసరా వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్‌పై విరుచుకుపడ్డారు. సర్ క్రీక్ వద్ద దుస్సాహసానికి పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని, చరిత్రను..భౌగోళిక స్వరూపాన్నీ మార్చివేస్తామని హెచ్చరించారు. వివాదాస్పద సర్ క్రీక్ ప్రాంతంలోకి తన సైనిక నిర్మాణాలను పాక్ విస్తరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన ఇలా స్పందించారు. "1965 యుద్ధంతోపాటు సిందూర్‌ను కూడా పాకిస్థాన్ గుర్తుపెట్టుకోవాలి. రెండు సందర్భాల్లోనూ లాహోర్ వరకు వెళ్లి మన వాయుసేన తన సత్తా చాటింది. కరాచీకి వెళ్లే రహదారి సర్ క్రీక్ గుండానే పోతుందనేది దాయాది దేశం మరవొద్దు" అని రాజ్‌నాథ్ హెచ్చరించారు. కాగా, సైనికులతో కలిసి ఆయుధ పూజలో పాల్గొన్న ఆయన, సర్ క్రీక్ ప్రాంతాన్ని శక్తివంతం చేస్తూ నెలకొల్పిన జాయింట్ కంట్రోల్ సెంటరును, టైడల్ బెర్తింగ్ వ్యవస్థను ప్రారంభించారు.

**ఏమిటీ సర్ క్రీక్ వివాదం?**



భారత్, పాకిస్థాన్ మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాల్లో 'సర్ క్రీక్' ఒక ముఖ్యమైన అంశం. వ్యూహాత్మక, ఆర్థిక, భద్రత దృష్ట్యా ఇరు దేశాలకూ ప్రాధాన్యం కలిగిన ప్రాంతం. గుజరాత్‌లోని రాణ్ ఆఫ్ కచ్, పాకిస్థాన్ మధ్య ఉండే సముద్ర తీర ఉప్పు నీటి కాలువనే 'సర్ క్రీక్'గా పిలుస్తారు. ఇది 100 కిలోమీటర్ల కంటే తక్కువ పొడవు ఉంటుంది. 'సర్ క్రీక్'లో సగం తమదని భారత్ వాదిస్తోంది. పాకిస్థాన్‌లో అతిపెద్ద వాణిజ్య కేంద్రమైన కరాచీకి, అక్కడి పోర్టుకు నేరుగా చేరుకొనేందుకు సర్ క్రీక్ గుండానే ప్రయాణించాల్సి ఉంటుంది.

**పది పాక్ జెట్లను ధ్వంసం చేశాం**

కూల్చినవాటిలో ఎఫ్-16, ఎస్‌జే-17లు

వాయుసేన చీఫ్ ఏపీ సింగ్ ప్రకటన

ఆపరేషన్ సిందూర్ సమయంలో త్రివిధ దళాల సమన్వయంతో దాయాది పాక్‌ను చావుదెబ్బ కొట్టగలిగామని వాయుసేన చీఫ్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్‌లోకి 300 కిలోమీటర్ల మేర దూసుకెళ్లామని, ఇంత విస్తారమైన భూభాగంలోకి చొచ్చుకెళ్లడం ఇదే తొలిసారి అని (లాంగెస్ట్ కిల్) తెలిపారు. 93వ వాయుసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తొలిసారి ఆయన పాక్‌కు కలిగిన యుద్ధ నష్టాలను లెక్కలతోసహా వివరించారు. "పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్లను ధ్వంసం చేశాం. కూల్చివేసిన ఆరేడు జెట్లలో ఎఫ్-16లు (అమెరికా), జేఎఫ్-17( చైనా) కూడా ఉన్నాయి. 11 వైమానిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు మొదలుపెట్టడంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చింది" అని అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. 4రోజులు సాగిన యుద్ధంపై పాక్ కథనాలు 'మనోహరం'గా ఉన్నాయని, వాటితోనే వారిని సంతృప్తి పడనీయండంటూ ఆయన ఎద్దేవా చేశారు. మనవి 15 ఫైటర్ జెట్లను కూల్చివేశామన్న భ్రమల్లోనే బతికేస్తామంటే, అలాగే వారు చేయవచ్చునన్నారు.

# రెండేళ్ల జీతమిచ్చి.. ఉద్యోగుల తొలగింపు

న్యూఢిల్లీ

దేశంలోని అతి పెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 'సిబ్బంది పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం' కింద.. ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ చేపట్టింది. సంస్థ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేని, నైపుణ్యాలను పెంచుకోని ఉద్యోగులను ఇంటికి పంపిస్తోంది. ఇలా తొలగించే ఉద్యోగులకు 3నెలల వేతనాన్ని 'నోటీస్ పే'గా అందిస్తోంది. దానికి అదనంగా... ఉద్యోగులు టీసీఎస్‌లో ఎంతకాలంగా పనిచేస్తున్నారనే అంశం ఆధారంగా ఆరు నెలల నుంచి రెండేళ్ల వేతనాన్ని తొలగింపు ప్యాకేజీ కింద ఇస్తోంది. ఏ ప్రాజెక్టులోనూ లేనివారికి/ఎనిమిది నెలలకు పైగా బెంచ్‌పై ఉన్నవారికి కేవలం మూడు నెలల వేతనం మాత్రమే ఇచ్చి సాగనంపుతోంది. 10 నుంచి 15 ఏళ్లు సంస్థలో పనిచేసినవారికి ఏడాదిన్నర వేతనం.. 15 ఏళ్లకు పైగా సంస్థలో ఉన్నవారికి రెండేళ్ల వేతనం ఇస్తోంది. పదవీ విరమణ వయసుకు దగ్గరలో ఉన్నవారికి 'టీసీఎస్ కేర్స్' పథకం కింద ముందే పదవీ విరమణ చేసే అవకాశాన్ని కల్పిస్తోంది. అందులో భాగంగా వారికి పూర్తిస్థాయి పదవీ విరమణ ప్రయోజనాలు, బీమా, అదనంగా తొలగింపు ప్యాకేజీ కింద ఆర్నెల్ల నుంచి రెండేళ్ల వేతనాన్ని అందిస్తోంది. నానాటికీ పెరుగుతున్న ఏఐ ప్రభావం, క్లైంట్ల డిమాండ్ల మేరకు.. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తన సిబ్బందిలో 2% మందిని (దాదాపు 12 వేల మందిని) తగ్గించుకోనున్నట్లు ఈ ఏడాది జులైలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

**వివరాలు చెప్పండి..**

ప్రపంచవ్యాప్తంగా తన సిబ్బందిని టీసీఎస్ తొలగిస్తున్న నేపథ్యంలో.. అమెరికాలో నియామకాలకు సంబంధించి టీసీఎస్ అనుసరిస్తున్న విధానాలపై యూఎస్ సెనెటర్లు 9 ప్రశ్నలు సంధించారు. ఈమేరకు సెనెట్ జ్యుడిషియరీ కమిటీ చైర్మన్ చార్లెస్ గ్రాస్‌లే, ర్యాంకింగ్ మెంబర్ రిచర్డ్ డర్బిన్ టీసీఎస్ సీఈవో కె.కృత్తివాసన్‌కు సెప్టెంబరు 24న లేఖ రాశారు. ఇటీవలికాలంలో అమెరికాలోని జాక్సన్ విల్లేలో దాదాపు 60 మంది ఉద్యోగులను టీసీఎస్ తొలగించిన విషయాన్ని అందులో పేర్కొన్నారు. 2025లో టీసీఎస్ సంస్థ 5,505 మంది హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకోవడానికి అనుమతి పొందిన నేపథ్యంలో.. ఒకవైపు అమెరికన్లను తొలగిస్తూ.. ఇలా హెచ్-1బీ ఉద్యోగుల కోసం వేలాది పిటిషన్లు దాఖలు చేయడమేమిటని ప్రశ్నించారు. టీసీఎస్ తన కార్యాలయాల్లో ఉద్యోగాలకు తగిన అర్హతలున్న అమెరికన్ ఉద్యోగులను గుర్తించలేకపోవడం నమ్మదగినదిగా లేదని వ్యాఖ్యానించారు. వయసు మళ్లిన అమెరికన్ ఉద్యోగులను తొలగించి.. వారి స్థానాలను దక్షిణాసియా దేశాలకు చెందినవారిని హెచ్-1బీ వీసాలపై తెచ్చి భర్తీ చేస్తోందన్న ఆరోపణలు టీసీఎస్‌పై ఉన్నాయి. దీనిపై 'ఈక్వల్ ఎంప్లాయ్‌మెంట్ ఆపర్చునిటీ కమిషన్' దర్యాప్తు జరుపుతోంది. ఇలాంటి సమయంలో.. అమెరికన్లను హెచ్-1బీ వీసాపై వచ్చినవారితో భర్తీచేయడం సంస్థకు ఏవిధంగానూ మేలు చేయదని సెనెటర్లు తమ లేఖలో పేర్కొన్నారు. హెచ్-1బీ వీసాపై తెచ్చినవారితో అమెరికన్ ఉద్యోగుల స్థానాన్ని భర్తీ చేస్తున్నారా? హెచ్-1బీ వీసాలపై వచ్చినవారికి అమెరికన్ ఉద్యోగులకు చెల్లించే వేతనాల్లో తేడాలు ఎంత? వంటి ప్రశ్నలు అడిగి.. 10వ తేదీలోగా వాటికి పూర్తివివరాలతో సమాధానాలు ఇవ్వాలని కోరారు.

# పరీక్ష రాశాక ప్రశ్నపత్రం, జవాబులు చూసుకోవచ్చు

న్యూఢిల్లీ

కేంద్ర ప్రభుత్వ శాఖలు, వివిధ విభాగాల్లో నాన్ గెజిటెడ్ పోస్టులను భర్తీ చేసే స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎసఎససీ) తాను నిర్వహించే పరీక్షలకు సంబంధించి కీలక సంస్కరణలు చేసింది. పరీక్ష అనంతరం అభ్యర్థులు తమ ప్రశ్న, జవాబు పత్రాలు చూసుకునే అవకాశం కల్పించిన ఎస్ఎససీ... ఇకపై మార్కుల ఆధారంగా కాక పర్సంటైల్ విధానంలో అభ్యర్థుల మెరిట్ జాబితాను నిర్ణయించనుంది. ప్రశ్నపత్రం లికేజీలు నిరోధానికి డిజిటల్ వాల్ట్‌ల వినియోగించనున్న ఎస్ఎససీ.. పరీక్ష కేంద్రాల్లో ఆధార్ గుర్తింపు ఆధారంగా అభ్యర్థుల హాజరు తీసుకోనుంది. పరీక్షల నిర్వహణ మరింత పకడ్బందీగా, అభ్యర్థుల ఎంపిక మరింత పారదర్శకంగా జరిగేలా ఈ సంస్కరణలను అమలులోకి తెచ్చామని ఎస్ఎససీ శుక్రవారం ప్రకటించింది. ప్రశ్నపత్రాన్ని బహిర్గతం చేయడం, అందరికీ అందుబాటులో ఉండేలా చేయడం తాము అమలులోకి తెచ్చిన సంస్కరణల్లో అత్యంత కీలకమైనదని ఎస్ఎససీ పేర్కొంది. ఇకపై, అభ్యర్థులు పరీక్ష రాసిన వెంటనే తమకు వచ్చిన ప్రశ్నపత్రం, దానికి తామిచ్చిన సమాధానాలతోపాటు కీని కూడా చూసుకోవచ్చునని, వాటిని డౌన్‌లోడ్ కూడా చేసుకోవచ్చని ఎస్ఎససీ అధికారులు పేర్కొన్నారు. వాటి ఆధారంగా అభ్యర్థులు ఏదైనా ప్రశ్నపై బోర్డును సవాలు చేయవచ్చని వివరించారు. అయితే, ఏదైనా పరీక్ష వేర్వేరు షిఫ్ట్‌ల్లో జరుగుతుంటే మాత్రం.. ఆ పరీక్షలన్నీ పూర్తయిన తర్వాతే ప్రశ్నపత్రాలు, సమాధానాలు కనిపిస్తాయని, ఆ తర్వాతే సవాలు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. పరీక్ష జరుగుతున్న సమయంలో ప్రశ్నపత్రం బహిర్గతం కాకూడదనే ఈ నిబంధన అని తెలిపారు. ఓ ప్రశ్నను సవాలు చేసేందుకు గతంలో రూ.100గా ఉన్న రుసుమును కూడా ఎస్ఎససీ రూ.50కి తగ్గించింది. అంతేకాక, ఎంపిక చేసిన పలు పరీక్షల పాత ప్రశ్నపత్రాలను ఇక నుంచి అభ్యర్థులకు అందుబాటులో ఉంచుతామని ఎస్ఎససీ ప్రకటించింది. దీని ద్వారా పరీక్ష సిలబస్, మోడల్ ప్రశ్నపత్రం తదితర అంశాలపై అభ్యర్థులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపింది.

**పర్సంటైల్ విధానం..**

ఎస్ఎససీ అమలులోకి తెచ్చిన సంస్కరణల్లో భాగంగా ఇకపై అభ్యర్థుల ర్యాంకింగ్ లేదా మెరిట్ జాబితాను నిర్దేశిత పరీక్షలో వారు సాధించిన మార్కుల ఆధారంగా కాక పర్సంటైల్ విధానంలో నిర్ణయించనున్నారు. ప్రస్తుతం ఏదైనా ఉద్యోగానికి వేర్వేరు షిఫ్ట్‌ల్లో నిర్వహించే పరీక్షలకు వేర్వేరు ప్రశ్నపత్రాలు ఇస్తున్నారు. పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. ఓ షిఫ్ట్‌లో ప్రశ్నపత్రం సులువుగా ఉందని, మరో షిఫ్ట్‌లో ఇచ్చిన ప్రశ్నపత్రం కఠినంగా ఉందని అలాంటప్పుడు మార్కుల ఆధారంగా ఎంపిక ఎలా చేపడతారని విమర్శలు ఎదురవుతున్నాయి. ఇప్పుడు పర్సంటైల్ విధానంతో ఆ విమర్శలకు ముగింపు పలకవచ్చని ఎస్ఎససీ అధికారులు పేర్కొన్నారు. ఇక, ఒకరి బదులు మరొకరు పరీక్ష రాయడం, ఒక అభ్యర్థి ఒకే పరీక్షను పలుమార్లు రాయడం వంటి వాటిని నిరోధించేందుకు ఆధార్ అథెంటికేషన్ హాజరు విధానాన్ని కూడా అమలులోకి తెచ్చామని బోర్డు ప్రకటించింది. ప్రశ్నపత్రాల లీకేజీ సమస్యకు చెక్ పెట్టేందుకు ఇకపై డిజిటల్ వాల్ట్‌ల ద్వారా ప్రశ్నపత్రాలను ట్రాన్స్‌ఫర్ చేయనున్నామని ఎస్ఎససీ పేర్కొంది. డిజిటల్ వాల్ట్‌లో ఉన్న ప్రశ్నపత్రాలు హ్యాకింగ్ లేదా వేరే ఏదైనా మార్గంలో లీక్ అవ్వకుండా చూసేందుకు ఐటీ ఏజెన్సీల సేవలను వినియోగించుకుంటామని వెల్లడించింది. కాగా, అభ్యర్థుల సందేహాల నివృత్తి, ఫిర్యాదుల స్వీకరణకు ప్రస్తుతం 1800 309 3063 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ అందుబాటులో ఉండగా.. దీనికి అదనంగా ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చామని ఎస్ఎససీ తెలిపింది. అలాగే, అభ్యర్థులకు అందుబాటులో ఉండేందుకు గాను ఎక్స్(ట్విటర్)లో తమ అధికారిక ఖాతాను కూడా ప్రారంభించామని ఎస్ఎససీ శుక్రవారం ప్రకటించింది. ఆ ఖాతా ద్వారా అభ్యర్థులు ఎస్ఎససీకి సంబంధించిన కచ్చితమైన సమాచారాన్ని తెలుసుకోవచ్చునని పేర్కొంది.

**వాళ్లకి 14న పునఃపరీక్ష**

ఎస్ఎససీ ఇటీవల నిర్వహించిన సీజీఎల్‌ఈ-2025(కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ ఎగ్జామినేషన్) పరీక్షకు 125 నగరాల్లోని 255 కేంద్రాల్లో 13.5 లక్షల మంది హాజరయ్యారు. సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల ఇందులో కొన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇందుకు సంబంధించి అభ్యర్థుల నుంచి అందిన విజ్ఞప్తులకు స్పందించిన ఎస్ఎససీ.. సమస్య తలెత్తిన కేంద్రాల్లో పరీక్ష రాసిన వారికి అక్టోబరు 14న మళ్లీ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించింది. అభ్యర్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా సమాచారం అందిస్తామని వెల్లడించింది. ఈ పరీక్ష రాసిన అభ్యర్థులు కొత్త విధానం ప్రకారం అక్టోబరు 15 నుంచి ప్రశ్నలను సవాలు చేయవచ్చు. ఇక, 2025 అక్టోబరు నుంచి 2026 మార్చి మధ్యలో తాము నిర్వహించే పలు ముఖ్యమైన పరీక్షల ప్రణాళికలను కూడా ఎస్ఎససీ శుక్రవారం విడుదల చేసింది.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఉత్తరాంధ్ర అతలాకుతలం

-మొదటిపేజీ తరువాయి

శ్రీకాకుళం జిల్లా పలాస%-%కాశీబుగ్గ పట్టణాలు చెరువుల్లా మారాయి. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోనూ పలుచోట్ల అతి భారీ వర్షాలు కురవడంతో ఆయా ప్రాంతాలు జలమయమయ్యాయి. శ్రీకాకుళం జిల్లా అంతటా కుండపోత వర్షాలతో అనేక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. మెలియపుట్టి మండలం చుట్టూ నీరు చేరింది. మందసలో 13.9, హరిపురం (13.7), నందిగం (13.4), కంచిలి మండలం ఎంఎస్ పల్లె (13.1), టెక్కలి మండలం రావివలస (10.1), సోంపేట మండలం కొర్లాం (9.6), మెలియపుట్టి (9.3), కోట‘మ్మాళి (9), సంత‘మ్మాళి (8.9), పార్వతీపురం మన్యం సీతంపేటలో (8), సిరిగం (7.9), రాస్తకుంటబాయి (7.4), నిమ్మాడ (6.8), గార (6.7) వర్షపాతం నమోదైంది. చాలాచోట్ల విద్యుత్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల కారణంగా పాఠశాలలకు స్థానికంగా ఎక్కడికక్కడ సెలవు ప్రకటించారు. అరటి, బొప్పాయి, మొక్కజొన్న పంటలకు భారీగా నష్టం వాటిల్లింది.

**పలు మండలాల్లో 5 సెం.మీ పైగా వర్షం**

శ్రీకాకుళం జిల్లా రణస్థలం, కవిటి, పొలాకి, బుర్జ, ఆమదాలవలస, పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు, కొమరాడ, కురుపాం, జియ్యమ్మవలస, లావేరు, నరసన్నపేట, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ, విజయనగరం జిల్లా మెరకముడిదం, గరివిడి, పైడి భీమవరం, రాజాపురం, పార్వతీపురం మన్యం జిల్లా పచ్చిపెంట ప్రాంతాల్లో 5 సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసింది.

**విజయనగరం విలవిల**

విజయనగరం జిల్లాలో నదులు, వాగులు ఉప్పొంగాయి. పొలాలను వరద ముంచెత్తింది. ఈదురుగాలులకు విద్యుత్తు స్తంభాలు నేలకొరగడంతో గంటల తరబడి సరఫరాకు అంతరాయం కలిగింది. ఒడిశాలో భారీ వర్షాలతో నాగావళికి వరద పోటెత్తింది. పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకుని, బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. అరటి, చెరకు, వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కురుపాం నియోజకవర్గం గరుగుబిల్లి మండలం ఏసూరిగెడ్డ ఉధృతికి రావుపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన వంద ఎకరాల వరి ముంపునకు గురైంది. గొట్టా, భగీరథపురం, నీలాదేవిపురం, అంబావల్లి, పింద్రువాడ, రెల్లివలస, అక్కరాపల్లి, కిట్టాలపాడు, పాతహిరమండలం, జిల్లోడిపేట, కల్లట, గులుమూరు గ్రామాల్లో వందల ఎకరాలు ముంపులో చిక్కుకున్నాయి. పొట్ట, వెన్ను దశలో ఉన్న సమయంలో వరదతో పంటంతా పోయింది. వీరఘట్టం మండలంలో 850 ఎకరాల్లో అరటి, 100 ఎకరాల్లో మొక్కజొన్న, 250 ఎకరాల్లో వరిపంటకు నష్టం వాటిల్లింది. వట్టిగెడ్డ ఉధృతంగా ప్రవహించడంతో కురుపాం%-%రావాడ గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తూర్పుముఠాలో ఉన్న సుమారు 30 గిరిజన గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి.

తీరం దాటిన వాయుగుండం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం గురువారం ఒడిశాలోని గోపాల్‌పూర్%-%పారదీప్ మధ్య తీరం దాటింది. శుక్రవారానికి అతి బలహీనపడడంతో వర్షాలు తగ్గుముఖం పట్టాయి.

**ఈపీడీసీఎల్‌కు రూ.1.78 కోట్ల నష్టం**

వాయుగుండం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలుల తీవ్రతతో ఈపీడీసీఎల్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాలలో రూ.1.78 కోట్ల నష్టం వాటిల్లిందని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి వెల్లడించారు. గాలుల కారణంగా ఆరు సర్కిళ్లలోని విద్యుత్ లైన్లపై భారీ వృక్షాలు, ఫ్లెక్సీ బ్యానర్లు, చెట్లకొమ్మలు విరిగిపడ్డాయని తెలిపారు. 33 మండలాలకు గాను 25 మండలాల్లో విద్యుత్ పునరుద్ధరించామని చెప్పారు.

**వంశధార ఉధృతి**

భీతిల్లిన పరివాహక గ్రామాల ప్రజలు

గొట్టాకు మూడో ప్రమాద హెచ్చరిక జారీ

వర్షాల దెబ్బకు నాగావళి, వంశధార నదులు ప్రమాద స్థాయిని మించి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వంశధార ఐదారేళ్లుగా చూడని స్థాయిలో ఉగ్రరూపం దాల్చింది. 1.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో నదీ తీర గ్రామాల ప్రజలు భీతిల్లారు. శుక్రవారం సాయంత్రం నుంచి వంశధార శాంతించింది. ఒడిశాలోని ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గొట్టా బ్యారేజీలోకి నీటి మట్టం పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ధాటికి నదీ తీర ప్రాంత ప్రజలు రాత్రిళ్లు బిక్కుబిక్కుమంటూ కాలం గడిపారు. బాహుదా నది కూడా పొంగి ప్రవహించడంతో తీర గ్రామాలు, పొలాలు నీట మునిగాయి. మహేంద్రతనయకూ వరద ఉధృతి కొనసాగుతోంది.

**నేలకొరిగిన చెట్లు**

ఈదురుగాలులు విశాఖను వణికించాయి. దసరా రోజున భారీ గాలులతో కూడిన వర్షంతో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. 80 ప్రాంతాల్లో 170 పైగా చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు కూడా పడిపోయాయి.

**అల్లూరి జిల్లాలో కూలిన బడులు**

భారీ వర్షాలకు అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం పాలమామిడి పంచాయతీ వనభరంగిపాడులో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం గురువారం తెల్లవారుజామున కుప్పకూలింది. ముంచంగిపుట్టు మండలం జర్జుల పంచాయతీ సింధుపుట్టులో పాఠశాల నిర్వహించే రేకుల షెడ్డు గురువారం సాయంత్రం పడిపోయింది.

మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా

ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రహదారులు, విద్యుత్‌ను వెంటనే పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలు, వరద ప్రవాహాలపై ఉన్నతాధికారులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా మూడు జిల్లాల్లో నలుగురు మృతిచెందినట్లు అధికారులు చెప్పారు. విశాఖ నగరం కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఒకరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఆదేశించారు.

**వృద్ధ దంపతులను బలిగొన్న గోడ**

మరో రెండు ఘటనల్లో ఇద్దరు దుర్మరణం

క్యాబేజీ పంటంతా పోవడంతో రైతు ఆత్మహత్యాయత్నం

శ్రీకాకుళం జిల్లా మందస మండలం హంసరాలి పంచాయతీ చిన్నటూరులో గురువారం రాత్రి మట్టి గోడ కూలి పెళ్లలు మీద పడడంతో వృద్ధ దంపతులు సవర బుద్దయ్య (65), రూపమ్మ(60) ప్రాణాలు కోల్పోయారు. హరిపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందారు. వీరి ఇద్దరు పిల్లలు ఉద్యోగ రీత్యా బయట ఉంటున్నారు. సీఎం ఆదేశాల మేరకు వీరి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున పరిహారం ప్రకటించినట్లు ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు.

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం ఉదయపురంలో వర్షాలకు నానిన గోడ కూలడంతో అరవింద్ మృతి చెందాడు. ఇతడి సోదరుడు వినయ్‌ను స్థానికులు రక్షించి ఆస్పత్రికి తరలించారు.

శ్రీకాకుళం జిల్లా పలాస మొగిలిపాడు గ్రామానికి చెందిన సైని గోపాలరావు (47) వరదలో కొట్టుకుపోయి మృతి చెందాడు. గురువారం జాతీయ రహదారి వెంట పెద్దఎత్తున వరద ప్రవహిస్తుండగా... అవతల ఉన్న పొలాన్ని చూసేందుకు వెళ్లిన గోపాలరావు తిరిగి రాలేదు. పొలం దగ్గర ఉన్న ఖానాలో పడిపోయి చనిపోయాడు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం జె.రంగరాయపురంలో వేగావతి నదిలో యోగేశ్వరరావు (22) గల్లంతయ్యాడు.

పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం కళ్లికోటకు చెందిన కౌలు రైతు బి.రాంబాబు క్యాబేజీ పంట మొత్తం నీట మునగడంతో పురుగుమందు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

# నాడు అంధకారం.. నేడు ఉత్సవం.. ఉత్సాహం

-మొదటిపేజీ తరువాయి

అందరికీ తల్లికి వందనం అందిస్తున్నాం. ఒక్కొక్కరికి 2.5 లక్షల ఆరోగ్య బీమా ఇస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి చూపించాం. పట్టిసీమ ద్వారా పదేళ్ల కిందటే కృష్ణా డెల్టాకు గోదావరి నీరు తెచ్చాం. భవిష్యత్తులో కృష్ణా జిల్లాకు నీటి కొరత లేకుండా చేస్తామని మాటిస్తున్నా. 2019లో అధికారంలోకి వచ్చి ఉంటే 2020 నాటికే పోలవరం పూర్తి చేసేవాళ్లం. అమరావతిని గాడిలో పెట్టాం. విజయవాడను విడిచి వెళ్లిన వారంతా తిరిగి వచ్చేలా చేస్తాం. 57 శాతం ఓట్లు, 94 శాతం నియోజకవర్గాల్లో విజయాన్ని ఇచ్చారు. మిమ్మల్ని ఆనందపరిచేలా పాలన సాగిస్తాం' అని సీఎం తెలిపారు.

**జాతీయ సమైక్యతను చాటారు..**

'ఆధునిక తరంలో మన సంస్కృతి, సంప్రదాయాలను మర్చిపోతున్నారు. అలాంటి పరిస్థితుల్ని మార్చుతూ 11 రోజుల్లో 280 ప్రదర్శనలు నిర్వహించడం అసాధారణం. 2.5 లక్షలమంది ప్రేక్షకులు కళారూపాలను వీక్షించారు. డప్పు ర్యాలీతో గిన్నిస్ రికార్డు సాధించారు. హెలిరైడ్‌లో సైతం 2,000 మంది పాల్గొన్నారు. విద్యా, వ్యాపారం, పారిశ్రామిక, వ్యవసాయం తదితర 700 స్టాళ్లు ఏర్పాటు చేశారు. దేశంలోనే అత్యుత్తమ కళలు, కళాకారులతో ప్రదర్శనలు నిర్వహించి భిన్నత్వంలో ఏకత్వాన్ని, జాతీయ సమైక్యతను చాటారు. రాష్ట్రంలో భవిష్యత్తులో టెంపుల్ ఎకానమీ కీలకపాత్ర పోషించనుంది. మన రాష్ట్రంలో 27కి పైగా ప్రముఖ ఆలయాలున్నాయి. మనకు శక్తి పీఠాలు, పవిత్ర పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఇవన్నీ మన వారసత్వ సంపద. వాటిని కాపాడుకోవాలి. భవిష్యత్తులో టెక్నాలజీ గేమ్ ఛేంజర్. విజయవాడ, అమరావతి అనగానే ఏఐ, క్వాంటమ్ వ్యాలీ గుర్తొచ్చేలా చేస్తాను. టెక్నాలజీ వల్ల ఉద్పాదకత పెరిగి ఉద్యోగావకాశాలు వస్తాయి. ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలి' అని సీఎం తెలిపారు.

**ఉత్సవ్‌లో గిన్నిస్ రికార్డు..**

సీఎం ముందుగా బందర్ రోడ్డులో 3,000 మంది కళాకారులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కవాతులో (మెగా కార్నివాల్ వాక్) పాల్గొన్నారు. ప్రదర్శనలు తిలకించారు. ఇందులో 1,000 మంది డప్పు కళాకారులతో జరిపిన ర్యాలీ గిన్నిస్ రికార్డు నెలకొల్పింది. గిన్నిస్ రికార్డుల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీఎం.. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సభ్యులకు గిన్నిస్ రికార్డు పత్రాన్ని అందించారు. బందర్ రోడ్డు నుంచి ఆయన గొల్లపూడి ఎక్స్‌పో మైదానానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన రోబోటిక్ కిచెన్‌ను సందర్శించారు. ఏఐ సాంకేతికతతో పనిచేసే రోబో షెఫ్ తయారు చేసిన వంటకాన్ని రుచి చూశారు. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ పరీక్షలు

అమరావతి

ఇంటర్మీడియట్%-%2026 పబ్లిక్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శుక్రవారం ఇంటర్ విద్యా మండలి కార్యదర్శి నారాయణ భరత్ గుప్తా షెడూయ్ల్ విడుదల చేశారు. మొదటి ఏడాది పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి, సెకండియర్‌వి 24 నుంచి ప్రారంభమవుతాయి. ఈ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు ఉ.9 నుంచి మ.12 వరకు జరగనున్నాయి. ప్రాక్టికల్ పరీక్షలు వొకేషనల్ విద్యార్థులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు, జనరల్ విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు జరుగుతాయి. అలాగే, సమగ్ర శిక్ష ప్రాజెక్టులో భాగంగా నిర్వహిస్తున్న వొకేషనల్ ట్రేడ్స్‌కు ఫిబ్రవరి 13న ప్రాక్టికల్స్ ఉంటాయి. విద్యార్థులకు నైతిక విలువలు, మానవ విలువలు (ఎథిక్స్ అండ్ హ్యూమన్ వేల్యూస్)పై జనవరి 21న, పర్యావరణ విద్యపై 23న పరీక్ష నిర్వహిస్తారు. ఇక ఈ విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్, సీబీఎస్ఈ విధానం అమలుచేస్తుండడంతో కొందరు విద్యార్థులు రెండో భాష స్థానంలో ఆర్ట్స్ సబ్జెక్టులు ఎంచుకోవడం, ఎంబైపీసీ కోర్సు ప్రవేశం తదితర కారణాలతో ఒకరోజు ఒక పేపర్ విధానంలో పరీక్షలు జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నారు. అలాగే, గతేడాది ఫెయిలైన విద్యార్థులకు అనుగుణంగా బ్యాక్‌లాగ్ పేపర్లు పూర్తిచేసేలా షెడ్యూల్ రూపొందించారు. ఇదిలా ఉంటే.. ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపునకు ఈనెల 10 వరకు అధికారులు గడువునిచ్చారు. అపరాధ రుసుంతో ఈనెల 20 వరకు చెల్లించవచ్చు.

**మొదటి ఏడాది పరీక్షల షెడ్యూల్ ఇదీ..**

ఫిబ్రవరి 23 తెలుగు/సంస్కృతం/ఉర్దూ/హిందీ/తమిళం/ఒరియా/కన్నడ/అరబిక్/ఫ్రెంచ్/పర్షియన్
బ్యాక్‌లాగ్ సెకండ్ లాంగ్వేజ్ పేపర్%-1
25-2-%2026: ఇంగ్లిష్
బ్యాక్‌లాగ్ : ఇంగ్లిష్
27%-2-%2026 : చరిత్ర
బ్యాక్‌లాగ్ : బోటనీ, చరిత్ర
మార్చి 2 : మేథమెటిక్స్
బ్యాక్‌లాగ్ : మేథమెటిక్స్ 1ఏ
5%-3-%2026 : బయాలజీ
బ్యాక్‌లాగ్ : మేథమెటిక్స్ 1బి, జువాలజీ
7%-3-%2026 : ఎకనామిక్స్
బ్యాక్‌లాగ్ : ఎకనామిక్స్
10%-3-%2026 : ఫిజిక్స్
బ్యాక్‌లాగ్ : ఫిజిక్స్
12%-3-%2026 : కామర్స్
బ్యాక్‌లాగ్ : కామర్స్/సోషియాలజీ/ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్
14%-3-%2026 : సివిక్స్
బ్యాక్‌లాగ్ : సివిక్స్/మ్యాథమెటిక్స్ (బ్రిడ్జి కోర్సు)
17%-03-%2026 : కెమిస్ట్రీ
బ్యాక్‌లాగ్ : కెమిస్ట్రీ
20%-3-%2026 : పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/లాజిక్ (రెగ్యులర్ అండ్ బ్యాక్‌లాగ్)
24%-3-%2026 : మోడ్రన్ లాంగ్వేజ్/జియోగ్రఫీ (రెగ్యులర్ అండ్ బ్యాక్‌లాగ్)

సెకండియర్ షెడ్యూల్ ఇలా..

24%-2-%2026 : సెకండ్ లాంగ్వేజ్
26%-2-%2026 : ఇంగ్లిష్
28%-2-%2026 : బోటనీ/హిస్టరీ
3%-3-%2026 : మేథమెటిక్స్ 2ఎ/సివిక్స్
6%-3-%2026 : జువాలజీ/ ఎకనామిక్స్
9%-3-%2026 : మేథమెటిక్స్ 2బి
11%-3-%2026 : కామర్స్/సోషియాలజీ/ ఫైన్ ఆర్ట్స్/మ్యూజిక్
13%-3-%2026 : ఫిజిక్స్
16%-3-%2026 : మోడ్రన్ లాంగ్వేజ్/ జియోగ్రఫీ/మ్యాథమెటిక్స్%-%2(బ్రిడ్జి కోర్సు)
18%-3-%2026 : కెమిస్ట్రీ
23%-3-%2026 : పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/లాజిక్

## ఎమ్మెల్యేలను కట్టడి చేయాల్సిన బాధ్యత మంత్రులదే

-మొదటిపేజీ తరువాయి



ఉన్న అన్ని రిజర్వాయర్లలో వాటి సామర్థ్యంలో 93 శాతం మేర నీటిని నింపగలిగామని సీఎం మంత్రులతో అన్నారు. విజన్ 2047లో భాగంగా పెట్టుకున్న 10 ప్రధాన సూత్రాల్లో నీటిభద్రత ఒకటని, ఆ దిశగా అడుగులు వేయడంలో ఇది కీలక పరిణామమన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులకు ఈ సందర్భంగా సీఎం అభినందనలు తెలిపారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ అమలు చేస్తున్న కన్సెషనరీ హైబ్రిడ్ యాన్యుటి మోడ్ (సీహెచ్ఏఎం) బాగుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆ శాఖ పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులన్నింటినీ ఇదే విధానంలో చేస్తున్నారని, ఫలితంగా శాఖపై ఆర్థికభారం తగ్గిందని తెలిపారు. అదే సమయంలో కేంద్రం నుంచి, ఇతర ఏజెన్సీల నుంచి ఎక్కువ నిధులు రాబట్టుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ విధానాన్ని తమ తమ శాఖల్లోని అభివృద్ధి పనులకు అమలు చేసే విషయాన్ని పరిశీలించాలని సీఎం కోరారు. దేశంలోని తూర్పు ప్రాంత రాష్ట్రాల్లో కనెక్టివిటీ, పారిశ్రామిక ఉత్పత్తి, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన పూర్వోదయ పథకంలో ఏపీని కూడా చేర్చారని, ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, రైల్వేలు, జలమార్గాలు, విద్యుత్తు ఉత్పత్తి పెంపునకు పూర్వోదయ పథకం దోహదపడుతుందని, హార్టికల్చర్, ఆక్వాకల్చర్ వంటి రంగాలకు ఊపు తెస్తుందన్నారు. ఈ పథకం కింద రాష్ట్రానికి రానున్న రెండుమూడేళ్లలో సుమారు రూ.65 వేల కోట్లు వచ్చే అవకాశం ఉందని సీఎం మంత్రులకు వివరించారు. గోకులాల ఏర్పాటును వేగవంతం చేయాలని, మంత్రులందరూ ఈ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వీలైనన్ని ఎక్కువ గోకులాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. వీటి ద్వారా స్థానికులకు ఆదాయం సమకూరేలా చూడాలని కోరారు. కడపలో జిందాల్ ఉక్కు కర్మాగారాన్ని 2028 కల్లా పూర్తి చేస్తామని మంత్రులకు సీఎం తెలిపారు.

## అమరావతి కోసం ఎస్పీవీ

-మొదటిపేజీ తరువాయి

ఉపసంహరించుకునేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు క్యాబినెట్ అనుమతిని ఇచ్చింది. నీటి సంఘాల సభ్యుల ఎంపికకు, అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు సంబంధించి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించింది. దీనికోసం రూపొందించిన ముసాయిదా బిల్లుకు ఆమోదం తెలిపింది. ఇద్దరుకన్నా ఎక్కువమంది పిల్లలున్నా, ఈ పదవుల్లో కొనసాగటానికి ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. శుక్రవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఇలాంటి కీలక నిర్ణయాలెన్నింటినో తీసుకున్నారు. ఆ వివరాలను సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసార?థి మీడియాకు వెల్లడించారు. మంత్రిమండలిలో వ్యక్తిగత ఎజెండాలేవీ లేవని, ప్రజా సమస్యలపైనా చర్చించామని పార్థసార?థి తెలిపారు. “రాజధాని ప్రాంతంలో రెండో దశ భూసేకరణ అంశంపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదు. స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు, దీపం-2 పథకం లబ్ధితోపాటు రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు, జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్దేశించారు. అర్హులైన ప్రతి పేదకూ ఇల్లు, ఇంటి స్థలం ఇస్తాం” అని మంత్రి తెలిపారు.

**ప్రధాన నిర్ణయాలు..**

ఏపీటూరిజం పాలసీలో కారవాన్ టూరిజాన్ని చేర్చడానికి మంత్రివర్గం ఆమోదం. అలాగే, హోమ్ స్టే/ బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానాన్ని ప్రోత్సహించడానికి ఫ్రేమ్ వర్క్‌ను ఈ పాలసీలో భాగం చేసేందుకు సమ్మతి.

ఏపీ అసైన్డ్ ల్యాండ్స్(బదిలీల నిషేధం) బిల్లు 2025ను సవరిస్తూ ముసాయిదా బిల్లుకు ఆమోదం.

ప్రకాశం బ్యారేజ్, దివిసీమ భద్రత, నిర్మాణ పటిష్టతకు రూ.4.49 కోట్లతో వరద మరమ్మతు పనులకు ఆమోదం.

హంద్రి-నీవా సుజలస్రవంతి ప్రాజెక్టు రెండోదశ కింద రాకెట్ల గ్రామం వద్ద అమిద్యాల ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడానికీ, ప్యాకేజీ 52ఏ కింద మిగతా పనులను రూ.72.30కోట్లతో చేపట్టడానికీ అంగీకారం.

కడప జిల్లాలో మైలవరం ఆనకట్టకు రూ.3,19 కోట్లతో ప్లేట్లు, ఇతర అమరిక పనులు చేపట్టాలని నిర్ణయం.

తిరుపతి, తిరుమల తాగునీరు అవసరాల కోసం రూ.126.06 కోట్ల వ్యయానికి ఆమోదం.

అనంతపురం జిల్లా ఉరవకొండ, వజ్రకరూర్, విడపనకల్ మండలాలకు తాగునీరు, 10,500ఎకరాలకు సాగునీరు అందించే కొట్టాలపల్లి ఎత్తిపోతల ద్వారా హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి 100క్యూసెక్కుల నీరు ఎత్తి పోయడానికి రూ.55.60కోట్లతో పనులకు ఆమోదం.

అనంతపురం జిల్లా మిడ్ పెన్నార్ ప్రాజెక్టుకు రూ.5.20 కోట్లతో రబ్బర్ సీల్స్ మార్పిడి పనులకు ఆమోదం.

రాష్ట్ర జల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా అమృత్ 2.0 అమలుకు రూ.10,319కోట్లమేర పాలనా అనుమతి.

తిరుపతిలోని ఎస్వీ వెటర్నరీ వర్సిటీకి 16.19ఎకరాలు, గుంటూరు జిల్లా వెటర్నరీ ఆఫీసర్స్ హౌసింగ్ సొసైటీకి 10ఎకరాలు కేటాయింపు.

ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా రూ.వెయ్యికోట్ల వర్కింగ్ క్యాపిటల్ రుణంపొంది, దానిని పౌర సరఫరాల సంస్థకు ఇంటర్ కార్పొరేట్ రుణంగా బదిలీ చేసి.. ధాన్య కొనుగో లు బకాయిలను చెల్లించాలని నిర్ణయం.

నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురంలో ప్రభుత్వ భూమి 174.10ఎకరాలను గ్రీన్కో లిమిటెడ్‌కు రూ.6.25 లక్షలకు ఇవ్వాలన్న ప్రతిపాదనకు ఆమోదం.

నిరంతరం పని చేసే రిఫరెన్స్ స్టేషన్(సీవోఆర్ఎస) నెట్‌వర్క్‌ను నేషనల్ ప్లాట్‌ఫాంతో అనుసంధానించేందుకుగాను కుదిరిన అవగాహన ఒప్పందానికి ఆమోదం.

హిందూమత సంస్థలు, దేవదాయ చట్టం 1987(నంబరు30) సెక్షన్ 19(1-బీ)లోని 'కుష్ఠ వ్యాధితో బాధపడుతున్నారు' అనే పదం తొలగింపు.. కాళంగి నది ‘వరద’ పనులు రద్దు

చిత్తూరు-నెల్లూరు జిల్లాల పరిధిలో కాళంగి నది వరద నివారణ కోసం 2009లో నిర్మించతలపెట్టిన ఫ్లడ్ బ్యాంక్ పనులను మంత్రిమండలి రద్దుచేసింది. కాళంగి నది నుం చి తనయాలి ఆనకట్ట వరకు దాదాపు 27.50 కిలోమీటర్లమేర ఫ్లడ్‌బ్యాంకును నిర్మించాలని భావించారు. దీనికోసం రూ.30.24 కోట్లతో పనులు చేసేందుకు చెన్నైకు చెందిన మెసర్స్ జీవీఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు సంస్థకు పనులు అప్పగించారు. ఈ సంస్థ రూ. 19.05 కోట్లు ఖర్చుచేసి దాదాపు 62 శాతం మేర పనులు చేసింది. మరో రూ.11.29 కోట్ల విలువైన పనులు పెండింగ్‌లో ఉంచింది. భూసేకరణ అంశంలో కోర్టు కేసులు, అటవీ పర్యావరణ అనుమతులు రావడంలోని ఆటంకాల కారణంగా ఫ్లడ్‌బ్యాంక్ పనులు పూర్తికావడం లేదు. కాగా, శ్రీశైలం జలాశయం నుంచి 120 వరద రోజుల్లో రాయలసీమకు తాగునీటిని అందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది

### మానవాల బాబా మందిరంలో

# వైభవంగా విజయదశమి వేడుకలు



**శాశ్వత మందిర నిర్మాణ కర్తలు కట్ట విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి, ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు దంపతులు**

**500 మంది భక్తులకు అన్నసంతార్పణ**

**వేడుకగా సాయినాథుని పల్లకి ఉత్సవం**

**స్వర్ణసాగరం ఓజిలి అక్టోబర్ 03:**

మండలంలోని మానవాళి గ్రామంలోని బాబా మందిరంలో విజయదశమి వేడుకలను ఆలయ నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం కాగడా హారతి సాయినాథుని మేల్కొల్పికాగఢా హారతితో పూజలను ప్రారంభించారు. ఆలయ శాశ్విత నిర్మాణ కర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన



రెడ్డి, సత్య సుధాకర్, లక్ష్మీ సాయి, ఉచ్చూరు సాయి వెంకటేష్ రెడ్డి, జీవన, విక్రమ కార్తికేయ రెడ్డి, కట్టా గౌతంరెడ్డి, సాయి సుప్రియ, నేత్ర, సూర్య రెడ్డిల గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు పట్టి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మేనకూరు గ్రామానికి చెందిన కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజనా రెడ్డి దంపతులు ఉభయ కర్తలుగా వ్యవహరించి 500 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూఫ్ హారతితో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి సాయినాథుని పల్లకిని గ్రామ పురవీధులలో మేల తాళాలు డప్పు వాయిద్యాలు నడుమ కోలాహలంగా, ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు. విజయదశమి వేడుకలను విజయవంతం చేసినందుకు గ్రామస్తులకు మందిర నిర్మాణకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు.

**సాయినాథుని విశిష్టత**

విజయదశమి రోజున సాయిబాబా సమాధానాలు కోరుకునే వారు ఆయనను మానసికంగా ప్రార్థించి, వారి ప్రశ్నలకు



మార్గనిర్దేశం కోరవచ్చు. సాయిబాబా తమ సమాధి నుండి కూడా చురుకుగా ఉంటానని, సమాధిలో ఉన్నప్పుడు కూడా సమాధానాలు ఇస్తానని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా సాయి భక్తులు ఆయన లీలలను మానవ వివరణలకు అతీతంగా చూస్తారు.

**విజయదశమి రోజున సాయిబాబాను ప్రార్థించడం:**

విజయదశమి అనేది సాయిబాబా సమాధి దినం కూడా, కాబట్టి ఈ రోజున సాయిబాబా భక్తులు ఆయనను మానసికంగా స్మరించుకుంటారు. సాయిబాబా సమాధానాలు కోరుకునేవారు ఆయనను మానసికంగా పిలిచి, వారి ప్రశ్నలకు మార్గనిర్దేశం చేయమని కోరవచ్చు. సాయిబాబా లీలలు మానవ వివరణలకు అతీతమైనవి, కాబట్టి భక్తులు సాయి బాబాను వారి మనసులలో ప్రార్థించడం ద్వారా సమాధానాలు పొందుతారు.

**సమాధానాలు పొందే విధానం:**

మీరు ఏదైనా ప్రశ్న అడగాలనుకున్నప్పుడు, సాయిబాబాను మనసులో తలుచుకుని, మీ ప్రశ్న అడగండి. సాయిబాబా తన భక్తులకు తగిన మార్గదర్శనం చేస్తారని, తగిన సమయంలో సరైన సమాధానాలు ఇస్తారని నమ్ముతారని భక్తుల నమ్మకం.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

### కురుగొండలో ఘనంగా

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన పిఎసిఎస్ అధ్యక్షులు ధారా అంకయ్య**



**స్వర్ణసాగరం ఓజిలి అక్టోబర్ 03:**

మహాత్మా గాంధీ జయంతి అనేది మహాత్మా గాంధీ పుట్టినరోజును సూచించే ఒక ముఖ్యమైన జాతీయ సెలవు దినమని, ఈ రోజున గాంధీజీ అహింసా తత్వాన్ని, భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన సేవలను గౌరవించడం తోపాటు, ఆయన జీవితం, తత్వశాస్త్రం గురించి తెలుసుకుంటారని కురుగొండ సహకార సంఘం అధ్యక్షుడు ధారా అంకయ్య పేర్కొన్నారు. మండలంలోని కురుగొండ గ్రామంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంకు పూలమాలలు వేసి గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది జాతిపిత మహాత్మా గాంధీ జన్మదినం. 1869, అక్టోబర్ 2న ఆయన పోర్‌బందర్‌లో జన్మించారని తెలిపారు. గాంధీజీ సత్యం, అహింసలను అనుసరించారన్నారు. ఈ సిద్ధాంతాలతోనే స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన నిరసనలు, సత్యాగ్రహం ద్వారా లక్షలాది మందిని ఏకం చేసి, భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో పయనించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి రాధా కృష్ణారెడ్డి, పి శ్రీనివాసులు రెడ్డి, వీ నారాయణ రెడ్డి, కన్నా మణి, బి రవి, కే నాగరాజు, రాజేష్, రాగి మణి, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశాభివృద్ధి

### పదిమంది బిజెపిలో చేరిక

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి



**స్వర్ణసాగరం ఓజిలి అక్టోబర్ 03:**

పేద ప్రజల అభివృద్ధి కోసం దేశం ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో కష్టపడి పని చేస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. నాయుడుపేటలో ని బిజెపి కార్యాలయంలో ఓజిలి మండలం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన పదిమంది యువకులు గుంటమడుగు వెంకటేశ్వర్లు రాజు, మైలవరపు ఫణి, రాపూరు వెంకటేశ్వర్లు,శివ వర్ధన్, మురళీ కృష్ణలు ఆ పార్టీ మండల కన్వీనర్ బిల్లు పవన్ కుమార్ ఆధ్వర్యంలో సన్నారెడ్డి దయాకర్ రెడ్డి అధ్యక్షతన బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపిలో చేరిన యువకులకు పార్టీ కందు వాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు మొదలు పెడుతున్నారన్నారు. దేశంలో పేద ప్రజల సంక్షేమానికి ప్రధానమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ వారి అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత బిజెపి పార్టీకే దక్కుతుందన్నారు. దేశంలో మరోసారి ప్రజలు బిజెపి కే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కన్వీనర్ బిల్లు పవన్ కుమార్ యాదవ్, మాజీ మండల కన్వీనర్ వరప్రసాద్, కురుగొండ సహకార సంఘం డైరెక్టర్ కొండూరు రవీంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌ను

### మర్యాదపూర్వకంగా కలిసిన కర్లపూడి రాంబాబు



**కోట స్వర్ణసాగరం అక్టోబర్ 3**

కోట మండలం కర్లపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కర్లపూడి రాంబాబు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సత్కరించారు. గురువారం విజయదశమి సందర్భంగా తూర్పు కనుపూరు ముత్యాలమ్మ తల్లి దర్శించు కోవడానికి విచ్చేసిన పాసిం సునీల్ కుమార్‌ను కర్లపూడి రాంబాబు కలిసి విజయదశమి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం కర్లపూడి గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసు కెళ్లానని, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సునీల్‌కుమార్ త్వరగా సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని తెలిపారని ఈ సందర్భంగా రాంబాబు తెలిపారు.

## ముక్కంటి అనిల్ రాజేశ్వరి దంపతులను ఆశీర్వదించిన నేతలు

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం అక్టోబర్ 3**



మండలంలోని కోడూరు పంచాయతీ పాత మత్స్యకార పాలెం పెద్దకాపు ముక్కంటి రామలింగయ్య కుమారుడు ముక్కంటి అనీల్ రాజేశ్వరి దంపతులను శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్సీ బీదారవిచంద్ర స్థానిక నేతలు అభినందించి ఆశీర్వ దించారు

## "కోడూరు శ్రీ పోలేరమ్మ ఆలయంలో విజయదశమి పూజలు"

**ఉభయ కర్తలుగా కుల్లూరుశేషు మాధవి దంపతులు**



**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

మండలంలోని కోడూరు గ్రామంలోనిశ్రీ పోలేరమ్మ ఆలయంలో గురువారం గ్రామానికి చెందిన కుల్లూరుశేషు మాధవి ఉభయకర్తల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. స్థానిక అర్చకులు బండారం మణికంఠ స్వామి దంపతులను గోత్రనామాలతో ఆశీర్వదించివేదమంత్రాలతో అమ్మవారిని పూజించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటం ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. విద్యుత్ దీప కాంతులతో బాణాసంచా హెూరు తో ఆలయం వద్ద సందడి నెలకొంది. గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలలో పామంజిదుర్గ వేముల సుబ్రహ్మణ్యం. పి సుబ్బయ్య రమణమ్మ నవీన్ కుమార్ పోకూరు శ్రీనివాసులు మంజుల నెరునూరుసురేష్ కుల్లూరు మస్తాన్ రమణయ్యదగ్గు మురళి కొరుటూరు గణేష్ రొయ్యల సురేష్ గ్రామస్తులు బంధువులు అభిమానులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేద ప్రజలకు వైద్యం




**వీకోట స్వర్ణసాగరం అక్టోబర్ 3.**

చిత్తూరు జిల్లా వీకోట మండలం పాముగానిపల్లి గ్రామపంచాయతీ పాముగానిపల్లి గ్రామంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద రైతులకు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరానికి రైతుల నుండి విశేష స్పందన లభించింది. అనేక మంది రైతులు ఈ శిబిరానికి విచ్చేసి ప్రాథమిక వైద్య సేవలు డాక్టర్ల వద్ద చెకప్ చేయించుకొని బీపీ షుగర్ థైరాయిడ్ క్యాన్సర్ వంటి తదితర సమస్యల గురించి ముందుగానే నిర్ధారించుకొనుటకై ముందుకు వచ్చినారు. పేదరికంతో వైద్యం చేయించుకోలేని పేద ప్రజలకు ఇది ఒక్క చక్కటి అవకాశంగా భావించారు. వైద్యం కోసం వచ్చినటువంటి ప్రజలకు బిపి షుగర్ ఉండటానికి వారికి ఉచిత మందులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్ గజేంద్ర, వీకోట మండల పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర వేర్హౌస్ స్టేట్ డైరెక్టర్ ఏఎం రంగనాథ్, రాంబాబు, హరినాథ్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం

### నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కిషన్ చంద్



**వెదురుకుప్పం (శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం:**

ఓటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలకి రైతుల పక్షపాతిగా అవతరించిందని, దీనంతటికీ కారణం సీఎం చంద్రబాబునని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురసాల కిషన్ చంద్ తెలిపారు. గురువారం మండలంలోని తెల్ల గుండ్లపల్లి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన గోకులం షెడ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, టిడిపి సీనియర్ నాయకులు రాజగోపాల్, గ్రామ కమిటీ కార్యదర్శి జిన్నా మంగుంట గ్రామ కమిటీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, నాగార్జున, భాను, శేఖర్, వెంకటరత్నం, కుప్పయ్య, మునివెంకటప్ప, మోహిత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా అందుకో మా నివాళి..

### సంఘ సేవకుడు పైనేని మురళి



**శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: (అక్టోబర్ 3)**

జాతిపిత మహాత్మ గాంధీ లేని లోటు ప్రస్తుతం సమాజంలో ప్రస్ఫుటంగా కనబడుతోందనీ ,సమాజంలో హింస, అహింస పెట్రేగిపోతుండడంతో వాటన్నిటినీ నిర్మూలించాలంటే మహాత్మా గాంధీలా ఉద్యమాలు చేపడితే సమాజం కుదుటపడుతోందని సంఘ సేవకుడు పైనేని మురళి ఉద్ఘాటిచ్చారు.గురువారం మండలంలోని వివిపురం పంచాయతీ సచివాలయంలో పైనేని మురళి, వివిపురం పంచాయతీ సెక్రెటరీ బాలరాజు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘ సేవకుడు మాట్లాడుతూ సమాజంలో సోషియాలజీ కనుమరుగవుతోందనీ, ఇలా చూస్తూ పోతే రేపటి తరం ఇబ్బందులకు గురవుతానన్నారు. అందుకే ప్రతి యువత మేల్కొని సంఘ సేవకులు పట్ల మొగ్గుచూపితే , సమాజ ఉద్దరణకు దారితీస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో పైనేని ధనుంజయ నాయుడు, సిద్దయ్య శెట్టి, దాము ఆచారి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# "సామాన్య శ్రేయ నిధి"తో

# శ్రీ కోదండరామస్వామి ఆలయ నిర్మాణం





**కోడూరు పాత మత్స్యకారపాలెంలో శంకుస్థాపన చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి ఎమ్మెల్సీ బీద**

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

సామాన్య శ్రేయ నిధితో (కామన్ గుడ్ ఫండ్) మండలంలోని కోడూరు పాత మత్స్యకార పాలెంలో శ్రీ కోదండరామ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సిపి హేచరీథాయిలాండ్ ప్రతినిది చింగ్చాంగ్‌లు సంయుక్తంగాస్థానిక పెద్దకాపుముక్కంటి రామ లింగయ్య తదితర కాపుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామన్ గుడ్ ఫండ్ దామాషా పద్ధతిలో ఈ ఆలయ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు మత్స్యకారులు శ్రీరాముని తమ ఆదర్శ దైవంగా భావించి ఆరాధించడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. శ్రీరామ ఆలయాల ద్వారా ప్రతి సంవత్సరం నవమి వేడుకలు జరుపుకోవడం మత్స్యకారులకు సాంప్రదాయంగా వస్తుందన్నారు. శ్రీరాముని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు పుష్కలంగా ఉండాలన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మత్స్యకార సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు. శ్రీరామ మందిరం శంకుస్థాపన చేసుకోవడం శుభ పరిణామమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రి బ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, విజయ డైరీ డైరెక్టర్ కోడూరు శ్రీనివాసుల రెడ్డి (వరిగొండ చిన్న బాబిరెడ్డి) తోటపల్లి గూడూరు సహకార బ్యాంక్ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్ మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు. వెంకన్నపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య రాష్ట్ర పంచాయతీ చాంబర్ కార్యదర్శి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు దువ్వూరు శ్రీనివాసుల రెడ్డి దువ్వూరు జానకిరామ్ రెడ్డి మత్స్యకారపాలెం పెద్దకాపు ముక్కంటి రామలింగయ్య పామంజి ఏడుకొండలు కంజి అంజయ్య కంజిసాయిరాం కంజిసుధాకర్ ముక్కంటి వీరరాఘవయ్య శ్రీరాములు ముక్కంటి రమేష్ అక్కయ్య గారి గోవిందు కొమారిశ్రీనివాసులు పామంజి దొర బాబ పామంజిరమణయ్య దండు వాసు మత్స్యకార గ్రామాల నేతలు కాపులు హాజరైనారు"ప్రత్యేకంగా తలంబ్రాలు" స్థానిక నడిమి మత్స్యకారపాలెం నుంచి ఉదయం పామంజి దొరబాబు గ్రామ కాపులు శ్రీరామునికి తలంబ్రాలు సమర్పించేందుకు మంగళ వాయిద్యాలతో తరలి వెళ్లి సమర్పించారు

## శ్రీ జ్వాలాముఖి అమ్మవారి లడ్డు రూ 85వేల 116 వేలంపాట దక్కించుకున్న నాగేంద్ర కుమార్

**తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

మండలంలోని వరిగొండ శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన లడ్డువేలం పాటలోఅమ్మవారి భక్తుడు నెల్లూరుకు చెందిన కోనంగి నాగేంద్ర కుమార్ రూ85 వేల 116 రూపాయలకు కైవసం చేసుకున్నారు. నాగేంద్ర కుమార్‌ను ఆలయ చైర్ పర్సన్ కోడూరు రాజేశ్వరి వారిని కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రదక్షణం చేయించి దైవ దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే తన ఆశయంగా పేర్కొన్నారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు విజయవంతం చేయడంలో సహకరించిన ఉభయకర్తలు ధర్మకర్తల మండలి భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

## గాంధీజీ ఆశ్రమంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం అక్టోబర్ 3**

మండలంలోని పల్లిపాడు గాంధీజీ ఆశ్రమంలో 156వ జయంతివేడుకలు ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ వాకాటి.విజయ్ కుమార్ రెడ్డి మరియు గాంధీయవాది %ఖజ% కల్హారి, ఆశ్రమ అడ్వైజర్, రెడ్ క్రాస్ ఎంసీ నెంబర్ గుండుపాటి.ప్రసాద్ రెడ్డి, ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు ఖాదీ వస్త్రము మరియు పూలమాల సమర్పించారు. అదేవిధంగా ఆశ్రమ స్థలదాత పొనక. కనకమ్మ విగ్రహానికి ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల, కందికట్టు.రాజేశ్వరి, గంట. విజయశ్రీ, సర్వోదయ సర్వోదయ మండలి డిస్టిక్ కో ఆర్డినేటర్ అంకయ్య, సర్వోదయ మండలి వైస్ ప్రెసిడెంట్ రత్నం రాజు పట్టు వస్త్రము మరియు పూలమాల సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎంసీ నెంబర్ రంగయ్య నాయుడు,ఆశ్రమ కమిటీ సభ్యులు గణేశం.దయాకర్ రెడ్డి,గణేశం. సుమంత్ రెడ్డి, జివి రామిరెడ్డి, ఎన్.వి ప్రసాద్, మన్నెం. చంద్రశేఖర్ రెడ్డి, షేక్ అల్లాబక్షు, సర్వోదయమండలి కమిటీ సభ్యులు ఎం జి. చంద్రశేఖర్, గాంధీయ ప్రచారకర్త మోహన్, నేదురుమల్లి. సుబ్బారెడ్డి, బిజెపి మండల నాయకుడు కైలాస శ్రీనివాస్ రెడ్డి, గాంధీయవాదులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కార్యక్రమం అనంతరం గాంధీ జయంతి మరియు వర్ధంతిలా శాశ్వత అన్నదాతలు సిఆర్ రెడ్డి అన్నదానం చేశారు.

### రైల్వే ఓవర్ బ్రిడ్జి భూమి కోల్పోయిన రైతులకు పరిహారం

## రూ 1.15 కోట్ల చెక్కులు పంపిణీ



**మనుబోలు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో మనుబోలులో 4.04 ఎకరాలు కోల్పోతున్న 13 మంది రైతులకు రూ 1. 15 కోట్ల పరిహారం చెక్కులను శుక్రవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులు దళితులు బీసీలు నిరుపేదలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మడమనూరు గ్రామానికి చెందిన పలువురికి పొజిషన్ సర్టిఫికెట్లు అందించారు. ఆధార కార్డులు లేక సంక్షేమ పథకాలు అందకపోవడం బాధాకరమన్నారు. పైనాపురం కాలనీకి చెందిన 25 మంది చిన్నారులు ముత్తు కూరు వెళ్లి చదువుకునేందుకు కంపెనీ సహకారంతో వ్యాన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.చలి వేంద్రం విద్యార్థుల కోసం ఆదాని ఫౌండేషన్ వ్యాన్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చి నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు అధికారులు పాల్గొన్నారు

### రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును

## కలిసిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



**తవణంపల్లె స్వర్ణసాగరం అక్టోబర్-3**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర సచివాలయంలో క్యాబినెట్ సమావేశం అనంతరం టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. సప్తగిరి ప్రసాద్ ముఖ్యంగా తవణంపల్లి మండల కేంద్రంలోని కోదండరామ స్వామి దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలకు జీర్ణోద్ధరణ కార్యక్రమాలు చేపట్టాలనీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చిత్తూరు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల కొరతను నివారించి, మహిళల కోసం ప్రత్యేక వైద్యశాల, చిన్నపిల్లల విభాగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బంగారుపాల్యం ప్రభుత్వ వైద్యశాలలో డయాలిసిస్ యంత్రాల సంఖ్యను పెంచాలని, పూతల పట్టు పిహెచ్సిలో డయాలిసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులు, క్యాబ్ డ్రైవర్లకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంపై వస్తున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించాలనీ కూడా ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ఈ సందర్భంగా సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుందనే నమ్మకం ఉంది" అని తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలి

### మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు



**తవణంపల్లె స్వర్ణసాగరం అక్టోబర్-3**

చిత్తూరు జిల్లా, గంగాధరనెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, దేవలంపేట ప్రధాన కూడలి వద్ద ఉన్న ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం జరిగింది, ఈ చర్యను తవణంపల్లె మండల అంబెద్కర్ యువజన సేవ సంగం సభ్యులు తీవ్రంగా ఖండించారు. వారు మాట్లాడుతూ ఇది చాలా దుర్మార్గమైన చర్య. దీన్ని తవణంపల్లి అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాము, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని వెంటనే అరెస్టు చేసి, కఠినంగాశిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి సంబంధిత నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక డిఎస్పి, సీఐ, ఎస్ఐలను కోరుతున్నాం. బాబాసాహెబ్ అంబేద్క ర్ని అవమానించేలా చర్యలు చేయడం తప్పు, ఇలాంటి హేయమైన చర్యలు ఎవరు చేసినా వదిలిపెట్టేది లేదనీ, అంబేద్కర్ని అవమానించేలా, అగౌరవ పరిచేలా నడుచుకునే వారు ఎవరైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదని హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె అంబేద్కర్ యూజన సేవా సమితి సభ్యులు అంబెద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ట్రాక్టర్ ర్యాలీ

**తవణంపల్లి, స్వర్ణసాగరం అక్టోబర్ 3:**



తవణంపల్లి మండల కేంద్రంలోని మండ ల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" పై అవగాహన ట్రాక్టర్ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయరంగంలో మద్దతుగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి గొప్ప బహుమతి అందించా యని తెలిపారు. వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం ద్వారా రైతులపై ఆర్థిక భారం తగ్గిందని, దీనివల్ల రైతుల ఆదాయ వృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదం అవుతుందని అన్నారు. అలాగే, కొత్త జీఎస్టీ విధానం వల్ల బిందు సేద్యం సహా పలు పంటల ఉత్పత్తిలో రైతులు విస్తృతంగా లాభపడతారని ప్రవీణ్ వివరించారు. రైతు సంక్షేమమే దేశ ప్రగతికి బాట అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డి బాబు, వ్యవసాయ అధికారులు, సిబ్బంది, జీఎస్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' పై అవగాహన సదస్సు



**శ్రీసిటీ, స్వర్ణసాగరం అక్టోబర్ 3, 2025**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న 'సూపర్ GST – సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా, GST 2.0 ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రజలకు, మధ్య, చిన్న తరహా పరిశ్రమలు, కళాకారులు, వ్యాపారులకు వివరించేందుకు శ్రీసిటీలో శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీసిటీకి చెందిన వివిధ పరిశ్రమల ప్రతినిధులు, కమ్యూనిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ సంయుక్త డైరెక్టర్ జి. చంద్ర శేఖర్ స్వాగతం పలికి, సమావేశ ఉద్దేశాన్ని వివరించారు. GST అసిస్టెంట్ కమిషనర్లు టి. సుబ్బారావు, బి. ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని నడిపించారు. APIIC జోనల్ మేనేజర్ విజయ్ భారత్ రెడ్డి కూడా హాజరై, ఈ కార్యక్రమం యొక్క సమిష్టి దృక్పథాన్ని ప్రతిబింబించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన సుబ్బారావు, సూపర్ GST ద్వారా ప్రతి కుటుంబానికి 15,000 వరకు ఆదా సాధ్యమవుతోందని, వ్యాపార వృద్ధికి ఇది బలాన్ని ఇస్తుందని తెలిపారు. నిత్యావసరాలు, ఎలక్ట్రానిక్స్, వాహనాలు, ఆరోగ్య సేవలు వంటి 99% వస్తువులపై GST రేట్లు తగ్గించబడటంతో, ఈ ప్రయోజనాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. హాజరైనవారు QR కోడ్ స్కాన్ చేసి తమకు కలిగే ఆదా ఎంతవో తెలుసుకునేలా ప్రోత్సహించారు.ప్రవీణ్ కుమార్ గారు GST 2.0 ప్రజా కేంద్రిత విధానాన్ని వివరించారు. ఇల్లు నిర్మించడం, టీవీ, ఫ్రిజ్ కొనుగోలు చేయడం, స్కూటర్, బైక్ లేదా కారు కొనడం వంటి వ్యక్తిగత కలలు ఇప్పుడు తక్కువ ఖర్చుతో నెరవేరే అవకాశం ఉందని చెప్పారు. ఈ సంస్కరణలు ప్రజా సేవ సారాన్ని ప్రతిబింబిస్తున్నాయని, సమగ్ర ఆర్థిక అభివృద్ధికి ఇది దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.జాతీయ ఆర్థిక ప్రాధాన్యతలకు అనుగుణంగా, అన్ని రంగాల భాగస్వామ్యులను శక్తివంతంగా ప్రోత్సహించే ఈ తరహా కార్యక్రమాలను శ్రీసిటీ నిర్వహించడం ఎంతో ఉపయుక్తంగా ఉందని సభలో పాల్గొన్నవారు అభిప్రాయ పడ్డారు.

## డోర్నకల్ జడ్పీటీసీ రేసులో లాలు నాయక్

### 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి



**స్వర్ణసాగరం డోర్నకల్ అక్టోబర్ 03**

డోర్నకల్ జడ్పీటీసీ స్థానం ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో డోర్నకల్ జడ్పీటీసిగా పోటీ చేసేం దుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులు గుగులోత్ లాలు నాయక్, పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నాడు. ఉమ్మడి గొల్లచర్ల గ్రామపంచాయతీ పరిదిలోని కస్నాతండ గ్రామంలో 1973 సెప్టెంబర్ లో జన్మించిన లాలు నాయక్, యంఏ పూర్తి చేసి ఫస్ట్ క్లాస్ సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తూ ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయంలోకి రావడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా సేవ చేయడమే లక్ష్యంగా ఎంచుకొని కాంగ్రెస్ పార్టీలో 20 సంవత్సరాలగా పనిచేస్తున్నాను అని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్, గెలుపుకు కీలక పాత్ర పోషించారు. 2018-2019 మహబూబాబాద్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే 2019-2021వరకు ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేయడంతో మండలంలోని ప్రతి నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలతో స్నేహ భావం కలిగి ఉన్నారు. అలాగే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్, ఎంపీ బలరాం నాయక్‌కు లాలూ నాయక్, అత్యంత సన్ని హితుడు. లాలు నాయక్‌కు జడ్పిటిసి టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఇప్పటికే ప్రజల్లో చర్చ మొదలైంది. లాలూ నాయక్‌తో పాటు మరి కొంతమంది మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అదృష్టం ఎవరికి వరించనుందో వేచి చూడాలి.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై ట్రాక్టర్ల ర్యాలీ

**స్వర్ణసాగరం - తొట్టంబేడు**





శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని రైతులకు జీఎస్టీ తగ్గింపు తో కలిగే లాభాలను తెలియజేసేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కార్యక్రమం కింద ట్రాక్టర్ల ర్యాలీ, అవగాహన సమావేశం తొట్టంబేడు మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు. గతంలో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో ఫెర్టిలైజర్లు, మైక్రో న్యూట్రియంట్స్ పై 12 శాతం జీఎస్టీ ఉండేదని, ఇప్పుడు దాన్ని 7 శాతానికి తగ్గించామని తెలిపారు. అలాగే ఆధునిక సాంకేతిక పద్ధతులకు దోహదపడే కిసాన్ డ్రోన్స్‌పై పన్ను రాయితీని గణనీయంగా తగ్గించినట్లు వెల్లడించారు. ముందుగా డ్రోన్లపై 18 శాతం జీఎస్టీ ఉండగా, ఇప్పుడు కేవలం 5 శాతం మాత్రమే వసూలు చేస్తామని తెలియజేశారు. దీంతో రైతులకు దాదా పు 13 శాతం వరకు ఆదాకాగలదని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవ సాయ ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు వల్ల పంట ఉత్పత్తి వ్యయాలు తగ్గి, లాభదాయకత పెరగనుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీసీఎన్ ఎఫ్) షణ్ముగం, సేల్స్ టాక్స్ ఆఫీసర్ చెన్న రెడ్డి, ఏడీఏ రమేష్ రెడ్డి, ఎంఏఓ సురేంద్ర రెడ్డి, వెటర్నరీ డాక్టర్, హార్టికల్చర్ ఆఫీసర్, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు వ్యవసాయ రంగానికి ఎంతో తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్, బయో ఫెర్టిలై జర్లు వంటి ఆధునిక పద్ధతులు రైతుల భారం తగ్గించే అవకాశం ఉందని తెలియజేశారు. ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీ తొట్టంబేడు ప్రధాన వీధుల్లో ప్రదర్శనగా సాగింది. "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్" నినాదాలతో రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో అధికారులు రైతుల సందేహాలను నివృత్తి చేసి, జీఎస్టీ తగ్గింపుతో పొందగలిగే లాభాలను విపు లంగా వివరించారు. రైతులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, "ఇది మాకు నిజమైన ఊరట" అని తెలియజేశారు.

## "భక్తులకు తోడు నీడ "శ్రీ షిరిడి సాయిబాబా

**ఇందుకూరుపేట స్వర్ణసాగరం అక్టోబర్ 3**



భక్తులకు తోడు నీడ శ్రీషిరిడి సాయిబాబా అని దువ్వూరు మధుసూదన్‌రెడ్డి పవనమ్మ దంపతులు పేర్కొన్నారు. మండలంలోని నిడిముసిలి గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం విజయదశమి పర్వదినం పురస్కరించుకొని దువ్వూరు మధుసూదన్ రెడ్డి పవనమ్మ దంపతుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పల్లకి సేవ భక్తులను విశేషంగా ఆకర్షించింది. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ గావించారు. సమీప గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి శ్రీ షిర్డీ సాయిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. షిర్డీ సాయి సంకీర్తనామావళితో ఆలయం మార్మోగింది.ఈ వేడుకల్లో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిట్టపాలెం వద్ద రోడ్డు ప్రమాదం



**స్వర్ణసాగరం : డక్కిలి**

డక్కిలి మండలం పరిధిలోని మిట్టపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. డక్కిలి మండలం, కమ్మపల్లికి చెందిన జంగయ్య ఉదయం పనికోసం బైక్‌లో వెంకటగిరికి వెళ్తూండగా మార్గమధ్యలో మిట్టపాలెం వద్ద వెనకనుండి AP39AF 4972నెంబర్ గల బైక్ డీకొనడంతోఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో జంగయ్యకు కాలు విరిగింది. ప్రధమ చికిత్స కోసం జగ్గయ్యను 108లో వెంకటగిరి ప్రభుత్వ హాసిపిటల్‌కి చేర్చారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకువెళ్ళారు. ఈ సవఘటనపై పోలీసులు కేసునయోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే లలిత థామస్ అక్కను కలిసిన పూతలపట్టు దళిత నాయకులు



**పూతలపట్టు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

వైయస్సార్ పార్టీ అధిష్టానం మేరకు స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమించ బడిన పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే లలిత థామస్ అక్కని పూతలపట్టు దళిత నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ దేవుడు మంచి ఆయురారోగ్య భోగభాగాలు ఇచ్చి మరెన్నో పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవలు చేయాలని కోరమన్నారు కార్యక్రమంలో జడ్పిటిసి దేవిక .ఆకనామ్ బట్టు సర్పంచ్ ఎంఎస్ మనీ. పూతలపట్టు మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ వెంకటరమణ. కొత్తకోట ఎంపిటిసి నాగరాజు. మండల పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షులు కే షణ్ముగం. మాజీ సింగల్ విండోఅధ్యక్షులు జైపాల్ మండల సీనియర్ దళిత నాయకులు రామ్మూర్తి .బాలాజీ .బూత్ కమిటీ అధ్యక్షులు ఏ రవి. వార్డు మెంబర్ మురగయ్య. ఎం చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యంలో న్యూ ఫ్రెండ్స్ క్లినిక్ ప్రారంభం



**బంగారుపాళ్యం. స్వర్ణసాగరం, అక్టోబర్ 3**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు బి.దత్తాత్రేయరెడ్డి కుమారుడు డాక్టర్. బి.జ్యోతిరెడ్డి ఎంబిబిఎస్. ఎండి సర్జన్ నేతృత్వంలో న్యూ ఫ్రెండ్స్ క్లినిక్‌ను శుక్రవారం ఉదయం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బి. జ్యోతిరెడ్డి మాట్లాడుతూ తను పుట్టిన బంగారుపాళ్యంలో సేవ చేయాలని క్లినిక్‌ను ప్రారంభించానని తెలియజేసారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తనను సంప్రదించవలెనని డాక్టర్ జ్యోతి రెడ్డి తెలిపారు. రోగులకు సంబంధించి క్లినిక్ లో బెడ్స్ ను ఏర్పాటు చేసినట్లు బీపీ షుగర్ లాంటి చెకప్‌లు చేయించుకోవచ్చునని డాక్టర్ జ్యోతి రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎం.బి. కుమార్ రాజా, మాజీ వైస్ ఎంపిపి ఎం.బి. హిమాకర్ రాజా, యూత్ అధ్యక్షులు దిలీప్ రాజా, బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కామరాజు, తపోదర నాయుడు, నాయకులు, ప్రకాష్ రెడ్డి, థామస్, కృపాసాగర్ రెడ్డి, మండల రైతు నాయకులు పాలక్షి రెడ్డి, రాష్ట్ర సోషియల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతి రాజు, అశోక్ రెడ్డి, భారతమ్మ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, సోషియల్ మీడియా అధ్యక్షులు శైలేష్ బాబు, పాల్ రాజ్, జగదీష్, సతీష్ రెడ్డి, సోహైల్, అమ్ములు, సుధాకర్, చిన్నా, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిషా సురమర్ధిని దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**కాణిపాకం, స్వర్ణ సాగరం అక్టోబర్ 3**



మహిషా సురమర్ధిని అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి అనుబంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా ఈరోజు చివరి రోజు 11వ రోజు విజయ దశమి సందర్భంగా మహిషాసురమర్ధిని దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన మరగదాంభికా అమ్మ వారు, తరువాత జమ్మి చెట్టుకు పూజ, రాత్రి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం, ఈరోజు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా అగరంపల్లె చెందిన మాజీ చైర్మన్ ఏ.మోహన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తారు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, అర్చకులు వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి.. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు

# దేవలంపేట గ్రామంలో అర్ధరాత్రి అలజడి

**నిందితులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు నిరసన**
**చట్టపరంగా దోషులను శిక్షిస్తాం..**
**-ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, మురళీమోన్**
**-న్యాయపరంగా శిక్షించడమే కాకుండా, ఈరోజు నూతన విగ్రహం ఏర్పాటు చేస్తాం**
**కలెక్టర్ సుమిత్ కుమార్**
**నిందితులకు కఠిన శిక్ష తప్పదు**
**ఎస్పీ తుషార్ డూడీ**



**శ్రీరంగరాజపురం, స్వర్ణసాగరం (అక్టోబర్3)**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు గురువారం అర్ధరాత్రి నిప్పు పెట్టి ధ్వంసం ఘటన చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గ %శీ% , వెదురుకుప్పం మండలం, దేవలంపేట గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు మేరకు గురువారం అర్ధరాత్రి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టారని , స్థానిక సర్పంచి గోవిందయ్యకు సమాచారం చేరవేశారు. అనంతరం అతను ఘటన స్థలానికి వచ్చి కొంతమంది నాయకులు కలిసి నిరసన వ్యక్తం చేశారు.

బాధ్యులను శిక్షించడమే కాకుండా, రక్షణలో సీఎం చంద్రబాబు విఫలం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం అంటే, ఒక దళిత జాతే కాకుండా, యావత్తు అనగారిన వర్గానికి దేవుడని, అలాంటి వ్యక్తికి రక్షణ కల్పించడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని దుయ్యబట్టారు. అనంతరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి కృపాలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో ఒక దేవుడిగా అంబేద్కర్ అవతరించాడని, అలాంటి వ్యక్తికి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రక్షణ కరువైందన్నారు. దీనంతటిని వెలికి తీసి దుండగులను శిక్షించాలని ఆమె కోరారు.

**దుండగులను కటిలింగా శిక్షించాలి**
**దళిత సంఘాల నేతలు ఖండన**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలో ఒక దేవుడిగా గెలిచాడని, అలాంటి వ్యక్తికి





రక్షణ కల్పించాలని, డిమాండ్ చేశారు. ప్రస్తుతం దేవలంపేటలో జరిగిన ఘటనతో దళిత సంఘాలు నిద్రపోయాయన్నారు. ఈ సందర్భంగా దళిత సంఘాలు డేవిడ్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రిటైజ్ జడ్జి గుర్రప్ప, బిఎస్‌పి చిత్తూరు జిల్లా అధ్యక్షులు సురేంద్ర, ఇంచార్జ్ లోకనాదం, నియోజకవర్గ ఇన్చార్జ్ రమేష్ బాబు, బిఎఫ్ డిస్టిక్ ఉపాధ్యక్షుడు కేసీ మహానంది, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి చిరంజీవి, సత్యవేదు ఇంచా ర్జ్ ధనుంజయలు, నగరి నియోజకవర్గ ఇన్చార్జ్ నాగూర్, బి ఎస్ పి జి డి ఎన్ ఉపాధ్యక్షుడు సెంథిల్ కుమార్, వెదురు కుప్పం అధ్యక్షుడు ఉంగరాల నాగేశ్వరరావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

దళిత జాతికే అవమానం.. చేసినవారికి కఠిన శిక్ష తప్పదు

సంఘటన జరిగిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. స్థానిక నేతలతో పాటు, అధికారులతో కలిసి పోలీసు శాఖతో ఎమ్మెల్యేలు మాట్లాడుతూ దోషులను పట్టుకుని వెంటనే శిక్షించాలని కోరారు. అనంతరం ఘటన స్థలంలోని ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు, కార్యకర్తలు, నాయకులు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**దోషులను కఠినంగా శిక్షిస్తాం**

అంబేద్కర్ విగ్రహ దహన చేసిన దోషులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ రాజశ్రీ తుషార్ దూడి, డిఎస్పి మహమ్మద్ అజీజ్ లు తెలిపారు.

**అనుమానునితులుగా ఇద్దరు అదుపులో..**

స్థానిక సర్పంచ్ గోవిందయ్య, స్థానిక నేత సతీష్ నాయుడు అనుమానితులుగా అదుపులోకి తీసుకోవడం జరిగిందని పోలీస్ శాఖ వెల్లడించింది. నిజానిజాలను త్వరలో తెలియజేస్తామని పోలీస్ శాఖ తెలిపింది.

## అక్టోబర్ 15న బంగారు పాళ్యంలో మామిడి గర్జన సభ

## ఆఖిల పక్ష పార్టీల తోడ్పాటుతో నిర్వహణ



**బంగారుపాళ్యం, స్వర్ణసాగరం, అక్టోబర్ 3**

గత మూడు నెలలుగా మామిడి రైతుల సమస్య పరిష్కారంలో జరుగుతున్న విపరీత జాప్యాన్ని అరికట్టాలని, సత్వరం బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈనెల 15న బంగారుపాళ్యంలో మామిడి రైతు గర్జన సభ నిర్వహిస్తున్నట్లు మామిడి రైతుల సంక్షేమ సంఘం, ఉమ్మడి జిల్లా కమిటీ తీర్మానించింది.శుక్రవారం మామిడి రైతుల సంక్షేమ సంఘం, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం చిత్తూరులోని ఎస్టీయు కార్యాలయంలో టీ. జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్,, టి. జనార్దన్,, సి, మునీశ్వర్ రెడ్డి, కె. సురేంద్ర లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో 50,000 మంది మామిడి రైతులకు గుజ్జు ఫ్యాక్టరీలు, ర్యాంపులు, మరియు ప్రభుత్వ సబ్సిడీ( 8ం4) రూ 12 చొప్పున రూ 500 కోట్లు చెల్లించాల్సి వుండగా నెలలుగా కాలయాపన చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.. ప్రభుత్వ ప్రోత్సాహకం ?4 కూడా గత నెల 20తేదీ నుండి వేస్తామని అధికారుల ప్రకటనలు సైతం నీరుగారిపోవడం బాధాకరమన్నారు.. గత మూడు నెలలుగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహిస్తూ పోరాటం సాగిస్తున్నా కదలిక లేకపోవడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల తోడ్పాటుతో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కమిటీ నిర్ణయించింది. ఫ్యాక్టరీల వైఖరి ఎండగట్టేందుకు, ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చేందుకు ఈనెల 15వ తేదీన జరుగు మామిడి రైతు గర్జన సభకు, స్థానిక శాసనసభ్యులు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, వైసిపి, బిజెపి, జనసేన,బీసీవై, పార్టీల రాష్ట్ర నేతలు మరియు రాష్ట్ర రైతు సంఘం నేతలను సైతం ఆహ్వానిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శు లు, జనార్ధన్, మునీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.15 జరిగే రైతు గర్జన సభకు బంగారుపాళ్యం కు వేలాదిగా మామిడి రైతులు కదలి రావాలని వారు విజ్ఞప్తి చేశారు.ప్రధాన కార్యదర్శిగా. మునీశ్వర్ రెడ్డిజిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రధాన కార్యదర్శిగా సి.మునీశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె. సురేంద్ర, ఉపాధ్యక్షులుగా జి.త్యాగరాజ రెడ్డి సహాయ కార్యదర్శిగా బి. శ్రీనివాసులులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు అధ్యక్షులు టి.జనార్ధన్ ప్రకటించారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షులు, ఎ. ఉమాపతి నాయుడు, మునిరత్నం నాయుడు, భారతి, బి. మురళి,. త్యాగరాజు రెడ్డి, సహాయ కార్యదర్శులు, వి. సందీప్, బి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహంపై జరిగిన దాడిపై ఎం.ఎల్.ఎ మురళీమోహన్ ఆగ్రహం



**ఐరాల, స్వర్ణసాగరం అక్టోబర్ 3 :**

ఐరాల,గంగాధరనెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటించిన ఘటనపై పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ఆగ్రహించారు. శుక్రవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే థామస్‌తో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీలకు ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పును అంటించటానికి సంబంధించిన ఘటన చాలా భాధాకరం అని అన్నారు. ఈ ఘటనపై ఆయన కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సీ నియోజకవర్గాన్ని టార్గెట్ చేసే విధంగా కొందరు దుర్మార్గులు ఇలాంటి ఘటనకు పాల్పడడం అన్యాయం అని తెలిపారు. ఇలాంటి కుట్రాత్మక ఉద్దేశ్యాలకు పాల్పడినవారిని కనుగొని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తాం అని ఆయన తెలిపారు. ఎస్సీ నియోజకవర్గాన్ని టార్గెట్ చేసుకుని కొందరు దుష్టులు ఎస్సీ నియోజకవర్గాల్లో ముఖ్యంగా జీడి నెల్లూరులో సమర్థవంతమైనటువంటి నాయకత్వంతో ఎమ్మెల్యే పని చేస్తుంటే కుట్రలు, కుయుక్తులతో రాజకీయ సంక్షోభాన్ని సృష్టించాలని దురుద్దేశం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కచ్చితంగా ఇది వైసిపి కొట్ర అని, ఇందులో ఎటువంటి అనుమానం లేదని ఆయన స్పష్టం చేశారు. కొంతమంది రాజకీయ ఎత్తుగడలతో రాజకీయ కుట్రలతో కూటమ ప్రభుత్వాన్ని ఆ ప్రతిష్ట పాలు చేయాలని, అపవాది తీసుకురావాలని, అక్కడక్కడ ఉన్న అసంతృప్తుల్ని ఎరగా వేసి దుర్మార్గాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. మీరు తాకింది అంబేద్కర్ విగ్రహాని కాదని, మా గుండెలను తాకారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, జనం మధ్య చిచ్చు రూపే చలి కాల్చుకోవాలంటే ఊరుకునేది లేదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రిగా వ్యక్తి ఇక్కడకు వచ్చి అంబేద్కర్ విగ్రహానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీ జెండాలు పట్టుకొచ్చి మీ నాయకుడు విగ్రహం వద్ద పెట్టి ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడతారా అంటూ ఆయన ప్రశ్నించారు. ఇందులో వైసిపి కుట్రకోణం ఉందని, వైసీపీ నాయకుల హస్తముందన్నారు. దోషుల్ని పట్టుకోవడమే కాదు.. వాళ్ళ వెనకాల ఉన్న వారిని కూడా దోషులుగా సమాజం ముందు నిలబెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మళ్లీ అంబేద్కర్ విగ్రహాన్ని పున ప్రతిష్ట చేస్తామని, మరొకసారి ఇలాంటి ఘటనలు కాకుండా గట్టిగా బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.

## మండల ప్రచార విభాగం అధ్యక్షులుగా పాల్ రాజ్

**బంగారుపాళ్యం, స్వర్ణసాగరం, అక్టోబర్ 3**

బంగారుపాళ్యం మండల వైయస్సార్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులుగా తగ్గువారిపల్లె గ్రామ పంచాయతీకి చెందిన పాలరాజును నియమించినట్లు పూతలపట్టు నియోజకవర్గం వైఎస్సాఆర్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు పాలరాజుకు మండల ప్రచార విభాగం అధ్యక్షులు నియమించినందుకు శుక్రవారం పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ని సాలవ కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతి రాజు,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజా, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు శైలేష్ బాబు తదితరులు పాల్గొన్నారు



### బోయకొండ గంగమ్మ ఆలయంలో

# వేడుకగా మహా చండియాగం



**బంగారుపాళ్యం, స్వర్ణసాగరం.అక్టోబర్ 3**

బంగారుపాళ్యం మండల పరిధిలోని శ్రీవజ్రాలపురం బోయకొండ గంగమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మహా చండియాగం వేడుకగా నిర్వహిం చారు. ఉభయదారులుగా ఇంద్రనీల ఆడినేని ఆర్‌టీవీఎం ఈశ్వరయ్యుడు కుటుంబ సభ్యులు, క్షేత్రంలో వ్యవహరించారు. కర్నాటక నుంచి వచ్చిన వేద పండితులు యాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ నాయుడు మాట్లాడుతూ మండల ప్రజలు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

# అంబేద్కర్ పీపుల్ రైట్స్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

## అంబేద్కర్ విగ్రహాన్ని విరగగొట్టిన అగ్రకులస్తులపై చర్యలు చేపట్టాలి దళితులు డిమాండ్

## స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**స్వర్ణసాగరం కెవిబి పురం:**

అంబేద్కర్ పీపుల్స్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ థామస్ నేతృత్వంలో శుక్రవారం తిరుపతి జిల్లా కేవీబీపురం మండల కేంద్రంలో సాయంత్రం 7 గంటలకు దళితులు కొవ్వొత్తి చేత పట్టుకుని శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గురువారం తిరుపతి జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అగ్రకులస్తులు పెట్రోల్ పోసి తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ అసోసియేషన్ నేతలతో పాటు పార్టీలకు అతీతంగా దళిత నేతలు పాల్గొన్నారు. అగ్రకులస్తులపై ఎస్సీ ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో నేతలు థామస్ పరశురాం పాల్గొన డేవిడ్ బాలాజీ రవిచంద్రన్ శివ గిరిబాబు రమేష్ గణేష్ చంద్ర మునికృష్ణ బాల తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ రీసర్వేని సద్వినియోగం చేసుకోవాలి




**పెళ్లకూరు స్వర్ణసాగరం అక్టోబర్ 3.**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ యంత్రాంగం చేపడుతున్న భూముల రీ సర్వే కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ హరికృష్ణ వెల్లడించారు. మండలంలోని కొత్తూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని అన్ని రకాల భూములను ఫేస్ త్రి రీసర్వేలో భాగంగా సర్వే చేసే ప్రక్రియను శనివారం నుంచి ప్రత్యేక బృందాల ద్వారా చేపడుతున్నామని దీనిని విజయవంతం చేయాలని తాహాసిల్దార్ హరికృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తూరు గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ నందు రీ సర్వే జరుగు విధానమును, రీ సర్వే వలన లాభాలను రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈవిషయమై పట్టాదారులు సంబంధిత ఆధారాలతో సర్వే జరుగు సమయంలో ముందుగా తెలియజేసిన సమయానికి సర్వేకు హాజరుకావాలని కోరారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కొత్తూరు గ్రామంలోని రైతులు పూర్తి సహాయ సహకారాలను అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోషిని బాయ్, వీఆర్వో తేజ, మండల, గ్రామ రెవెన్యూ అధికారి ,గ్రామ సర్వేయర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి చేయి చేయి కలుపుదాం

## టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య



**పెళ్లకూరు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం మండలంలోని అన్ని ప్రాంతాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు చేయి చేయి కలిపి ఐకమత్యంగా ముందుకు సాగుదామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం శిరసనంబేడు గ్రామంలో నూతనంగా పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కత్తిరించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పార్టీ అధినాయకత్వం పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు సాగే విధంగా కలిసి మెలిసి రావాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి సంపదను దుర్వినియోగం కాకుండా కూటమి ప్రభుత్వం తరఫున అందరూ కలిసి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆయకట్టు చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, మదన్ నాయుడు, మల్లు ప్రసాద్, సుందరరామిరెడ్డి, రమణయ్య, చంద్రయ్య, రమేష్ రెడ్డి, పోలిరెడ్డి, రఘురామ య్య, వేణు రెడ్డి, కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ 50వ వార్షికోత్సవ వేడుకలు

**ఐరాల, స్వర్ణ సాగరం అక్టోబర్ 3**



ఐరాల,పూతలపట్టు, గురువారం మంగళ్ విద్యాలయం, పేట మిట్ట గ్రామము నందు 50వ శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ కలిగిన ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే నెపంతో పాటూరి రాజగోపాల్ నాయుడు స్ఫూర్తితో డాక్టర్ రామ చంద్ర నాయుడు గల్లా, శ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృక సంఘాన్ని స్థాపించి, అందులో ఎంతో మంది దాతలను భాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ, బీటెక్, సిఏ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనపరచిన 250 మంది విద్యార్థినీ విద్యార్థులకు 50 లక్షల రూపాయలు ఉపకార వేతనాలను అందించారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ ఇటీవల తాను రాసిన స్వీయ చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగిందని, ఆ పుస్తకం మొదటి ముద్రణలోనే 10,000 పుస్తకాలు అమ్ముడయ్యాయి. ఆ పుస్తకాల ద్వారా వచ్చిన నగదును గత సంవత్సరము అక్షరాల 50 లక్షల రూపాయలు, ఈ ఏడాది 50 లక్షల రూపాయలు మొత్తం కలిపి కోటి రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఆ మొత్తాన్ని ట్రస్టుకు విరాళంగా అందించడానికి చాలా సంతోషపడుతున్నామని, అదేవిధంగా ఇది నా డబ్బు కాదు, పదివేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు మరియు ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందుతున్న విద్యార్థులు అందరూ కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని దీవిస్తున్నాని తెలియజేశారు. ఈ సందర్భంగా అమర రాజా సంస్థల అధినేత రామ చంద్ర నాయుడు గల్లా మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా 1968లో 1000 రూపాయల పెటుబడితో ఈ ట్రస్ట్‌ను స్థాపించగా నేడు 10 కోట్లు దాటింది. విద్యార్థులు భవిష్యత్తులో స్థిరపడి ఈ సంస్థకు మరింత చేయూతనిస్తే మరి కొంతమందికి సహాయం చేయవచ్చని సూచించారు. ఈ ట్రస్ట్‌కు విరాళాలు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ కృష్ణ దేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ అధ్యక్షురాలు అయిన డాక్టర్ గౌరినేని రమాదేవి మాట్లాడుతూ లబ్ధి పొందిన విద్యార్థులందరూ చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి సరస్వతీపుత్ర బిరుదాంకితులు, టి.టి.డి అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డా.మేడసాని మోహన్, మాట్లాడుతూ వేలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకుంటున్న గల్లా కుటుంబాన్ని ముందుగా అభినందించారు. ఈ సంస్థకు విరాళాలు ఇచ్చి తమ దాతృత్వాన్ని దాటుతున్న వారందరినీ అభినందించారు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. అలాగే ప్రణీత్ పెనుమాడు డైరెక్టర్ ఆఫ్ ఎడిపై విద్యా సంస్థల అధినేత మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ఎంతైనా అవసరం అని గుర్తించి, గల్లా రామ చంద్ర నాయుడు పేద విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో ఈ సంస్థను స్థాపించి ఉపకార వేతనాలు అందించడం ఎంతో ప్రశంసనీయం అని మెచ్చుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఘనంగా అలరించాయి. ఈ సంస్థ కార్యదర్శి మహదేవ నాయుడు , కార్యవర్గ సభ్యులైన, సతీష్ రాళ్ళపల్లి, బాలాజీ కిరణ్ , ప్రణీత్ సుధీర్, డా. ప్రసాద్, ఉమాకాంత్, పేటమిట్ట గ్రామ సర్పంచ్ గల్లా రాధాక్రిష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్, దాతలు, పుర ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### తంగేళ్లపాలెం ప్రాథమిక వ్యవసాయ కేంద్రంలో

# రాజస్థాన్ షెడ్లకేనా నగదు లోన్లు

## రైతులకు లేదా..?

## అధికారులను నిలదీస్తున్న రైతన్నలు,



స్వర్ణసాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల పరిధిలో ఉన్న బంగారమ్మ గుడి దాటగానే తంగేళ్లపాలెం పిఎసిఎస్ కేంద్రంలో రైతులు సబ్సిడీ కోసం బంగారు నగలు కానీ, తన పొలం పట్టా పాస్ బుక్ తీసుకుని వస్తే నగదు ఇవ్వకుండా.. రాజస్థాన్ షెడ్లకు మాత్రం ఒక గ్రాము కు 7,000 ఇస్తారంట... రైతన్న అడిగితే గ్రాము కు 6100 అంట, అది కూడా అడిగితే.. డబ్బులు లేవుని, రైతుల చెప్పుతున్న సమాచారం, పిఎసిఎస్ కేంద్రంలో రాజస్థాన్ షెడ్లకు అధిక మొత్తంలో నగదు విస్తున్న వైనం... కమిషన్కు కక్కుర్తి పడి అధికారులు రైతులకు లోన్లు ఇవ్వకుండా రాజస్థాన్ షెడ్యూల్ ఇవ్వడం ఆంతర్యం ఏమిటిని రైతన్నలు ఆవేదనా.. ఎమ్మెల్యే సారూ తంగేళ్లపాలెం పిఎసిఎస్‌లో జరుగుతున్న అవినీతిని బయట పెట్టండి... రైతన్నలు వేడుకుంటున్న వైనం

# కనిగిరి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి

# ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి



**కనిగిరి స్వర్ణసాగరం అక్టోబర్ 03**

ఒంగోలు ప్రకాశం భవనంలోని పి.జి.ఆర్.ఎస్. సమావేశ హాల్లో శుక్రవారం జరిగిన దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజా బాబు దిశ కమిటీ చైర్మన్,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పలు అంశాల గురించి చర్చించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలతో జిల్లా అభివృద్ధితోపాటు కనిగిరి ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి కోరారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మేయర్ శ్రీమతి గంగాడ సుజాత అధికారులు, ప్రజా ప్రతినిధులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడుఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం

**పూతలపట్టు స్వర్ణసాగరం అక్టోబర్ 3**

పూతలపట్టు నియోజకవర్గం "ఆటో డ్రైవర్ల సేవలో" అనే ఈ కార్యక్రమం శనివారం ఉదయం పది గంటలకు గౌరవ పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ గారిచే ఆటో సేవలో ఉన్న లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమం జరుపబడును కావున నియోజకవర్గ స్థాయిలోని అన్ని మండలము చెందిన పూతలపట్టు యాదమరి బంగారుపాలెం తవణంపల్లి ఐరాల చెందిన గౌరవ మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు అధికార అధికార మాజీ మరియు ప్రస్తుత అందరూ సభ్యులు సదరు కార్యక్రమమునకు హాజరు కావలసింది కోరుచున్నాము ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం 12.00కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు డిజిటల్ స్క్రీన్ ద్వారానారా చంద్రబాబునాయుడు ప్రసంగించెదరు కావున అందరూ తప్పక హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము

# రైల్వే పెన్షనర్లకు డయాబెటిస్ పై అవగాహన సదస్సు





**రేణిగుంట స్వర్ణసాగరం అక్టోబర్ 03**

రేణిగుంట రైల్వే పెన్షన్ అసోసియేషన్ కార్యాలయం నందు మధుమేహం డయాబెటిస్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యూట్రీషియన్ జె.సి .రెడ్డి పాల్గొని మధుమేహం డయాబెటిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. వీరితోపాటు డాక్టర్ కర్ర యాదవ రెడ్డి సికింద్రాబాద్ ఏఐఆర్‌ఆర్ఎఫ్ డివిజనల్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో బ్రాంచ్ కార్యదర్శి జి జయంత్ కుమార్, బ్రాంచ్ చైర్మన్ హసన్ సాహెబ్, బ్రాంచి ట్రెజర ర్ ఏ అన్ను, ఆఫీస్ బేరర్లు జి రాజేంద్రప్రసాద్, రవీంద్ర బాబు, పి.ఆర్.రెడ్డి, అప్పా రెడ్డి, వి షణ్ముగం, వి రామమూర్తి, పి.వెంకటేశ్వర్లు, మణి, ఆర్ ఎస్ జ్ఞాన శేఖర్, కార్యాలయ సభ్యులు పాల్గొన్నారు.

# దేవస్థానం మాజీ చైర్మన్

## అంజూరు శ్రీనివాసులకు జన్మదిన శుభాకాంక్షలు



**స్వర్ణసాగరం -తొట్టంబేడు**

దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా పార్టీ నేతలు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ, మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా శుభాకాంక్షలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు కూడా పాల్గొని, అంజూరు శ్రీనివాసులకు పుష్పగుచ్ఛాలు అందించి, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, అంజూరు శ్రీనివాసులు ప్రజలతో సన్నిహితంగా మమేకమై, సామాజిక సేవలో ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు ఈ సందర్భంగా ఆయనకు ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ, పుట్టినరోజు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

### ఒంగోలు ప్రకాశం భవనంలో దిశా కమిటీ సమావేశంలో

# కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**కనిగిరి స్వర్ణసాగరం అక్టోబర్ 03**

ఒంగోలు ప్రకాశం భవనంలోని పి.జి.ఆర్.ఎస్. సమావేశ హాల్లో శుక్రవారం జరిగిన దిశా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజా బాబు దిశ కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని



మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని వెనుకబడిన ప్రాంతాలైన జగనన్న కాలనీ అర్బన్ కాలనీ కాశిరెడ్డి కాలనీ మరియు బీసీ కాలనీ ప్రాంతాలల్లో మంచినీటి వసతి లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం నీటి సరఫరాకు ప్రత్యేక నిధులు ఇవ్వాలని అలా ఇవ్వని కారణంగా మున్సిపాలిటీలోని వచ్చే రాబడి మొత్తము నీటికే ఖర్చు పెడుతూ అభివృద్ధి లేక ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం వెంటనే ప్రత్యేక నిధులు నీటి రవాణాకు విడుదల చేయాలని కోరినారు. అలాగే జగనన్న కాలనీకి మోడల్ స్కూల్ వద్ద నుండి రోడ్డు మంజూరు చేయాలని కొనినారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మేయర్ గంగాడ సుజాత అధికారులు, ప్రజా ప్రతినిధులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేహా శెట్టి పాట ఫ్లస్సయ్యిందా!



ఎడిటింగ్ లో తీసేసిన ఓజి ఐటెం సాంగ్ ని ఇటీవలే జోడించిన సంగతి తెలిసిందే. నేహా శెట్టి మీద బ్యాంకాక్ లో షూట్ చేసిన ఈ ప్రత్యేక గీతం వల్ల పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదు. ప్రీ క్లైమాక్స్ కు ముందు పవన్ కళ్యాణ్ గాయపడితే ఇమ్రాన్ హాష్మీ వచ్చే టైంలో దర్శకుడు సుజిత్ దీనికి ప్లేస్ మెంట్ ఇచ్చాడు. అయితే సీరియస్ గా జరుగుతున్న నెరేషన్ లో ఇది అడ్డం వస్తుందని భావించి ఫస్ట్ వెర్షన్ లో తీసేశారు. డీజే టిల్లు భామ ఆడిపాడినా ఎందుకు ఇంపాక్ట్ లేదంటే అందులో పవన్ కళ్యాణ్ డాన్స్ చేయడం లాంటివేవీ లేవు కాబట్టి. తమన్ కూడా మిగిలిన సాంగ్స్ రేంజ్ లో దీన్ని కంపోజ్ చేయలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఏతావాతా చెప్పేదేంటంటే నేహా శెట్టి పాట వల్ల కలిగిన ప్రయోజనం పెద్దగా లేదు. అందుకే తను కూడా ఒకచోట తప్ప ఎక్కడా ఓజి గురించి చెప్పడం కానీ, పవన్ కళ్యాణ్ తో స్క్రీన్ పంచుకున్నందుకు ఎగ్ జైట్మెంట్ చూపించడం కానీ ఏమి చేయలేదు. ఒకే ఫ్రేమ్ లో ఇద్దరు లేనప్పుడు తను మాత్రం ఏం చేస్తుంది. ఒక్కటి మాత్రం వాస్తవం. ఫ్లోకు అడ్డం వస్తాయని తీసేసిన పాటల వల్ల అమాంతం కలెక్షన్లు పెరగడం లాంటివి ఉండవు. దేవర, మిరాయ్ ఎంత పెద్ద హిట్టయినా తర్వాత యాడ్ చేసిన సాంగ్స్ వల్ల ఎక్కువ బెనిఫిట్ పొందలేకపోయాయి. ఒరిజినల్ గా లాక్ చేసిన వర్షన్లే బాగున్నాయని ఆడియన్స్ అనుకునేలా చేశాయి. సుహాస్ సీన్ తీసేయడం, అర్జున్ దాస్ ఫ్లాష్ బ్యాక్ అయ్యాక కాస్త ట్రిమ్ చేయడం లాంటివి కూడా కొంచెం మైనస్ అయ్యాయని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. సరే ఏదైతేనేం నేహా శెట్టిది బోనస్ గా ఫీలవ్వడం తప్ప ఎవరైనా చేయగలిగింది ఏమి లేదు. కాకపోతే మొదటిసారి ఓజి చూస్తున్న వాళ్లకు మాత్రం ఇదో స్పీడ్ బ్రేకర్ లా అనిపించడమే సమస్య.

# తట్టుకుని నిలబడుతున్న ఓజి



ఒకపక్క కాంతార చాప్టర్ 1 ఏ లెజెండ్ పాజిటివ్ టాక్ వెల్లువలా సోషల్ మీడియాని ముంచెత్తుతున్నప్పటికీ ఓజి మేనియా దాన్ని తట్టుకుని నిలబడుతోంది. దసరా పండగని క్యాష్ చేసుకునే పనిలో ఉన్న ఓజస్ గంభీర ఇప్పటిదాకా సుమారు రెండు వందల అరవై కోట్ల గ్రాస్ దాటేసి ట్రిపుల్ సెంచరీ వైపు పరుగులు పెడుతున్నాడు. 2025 హయ్యస్ట్ గ్రాసర్ గా ఉన్న సంక్రాంతికి వస్తున్నాంని అఫీషియల్ గా దాటేందుకు పరుగులు పెడుతున్నాడు. బుక్ మై షోలో గంటకు ఇప్పటికీ పది వేలకు పైగా టికెట్లు అమ్ముడుపోవడం చూస్తుంటే పవన్ సునామి బాగానే వెళ్తోందని అర్థమవుతోంది. ముఖ్యంగా నైజాం వసూళ్లు భారీగా ఉన్నాయి.ఏపీలో పది రోజుల పాటు పెంచిన టికెట్ ధరలే కొనసాగించాలని డిస్ట్రిబ్యూటర్లు నిర్ణయించుకోవడంతో దాని ప్రభావం ఆక్యుపెన్సీల మీద పడుతోంది. మెయిన్ సెంటర్స్ లో పవన్ క్రేజ్ పుణ్యమాని చెల్లిపోతోంది కానీ బిసి కేంద్రాల్లో హౌస్ ఫుల్స్ ఆలస్యంగా జరుగుతున్నాయి లేదా మొత్తం సోల్డ్ అవుట్ చేయలేకపోతున్నాయి. ఒకవేళ తెలంగాణ తరహాలో ప్రభుత్వం అనుమతించిన రెగ్యులర్ గరిష్ట ధరలే అమలులో ఉంటే ఓజి రన్ ఇంకా బలంగా ఉండేదని ట్రేడ్ టాక్. అయితే పెట్టుబడి కోణంలో చూసుకుంటే వేగంగా రికవర్ కావాలంటే పండగ టైంలో పెంపులు ఉంచేయక తప్పదు. అందుకే దాన్ని కంటిన్యు చేస్తున్నారు. వచ్చే వారం కూడా చెప్పుకోదగ్గ రిలీజులు లేవు కాబట్టి ఓజి అంత సులభంగా డ్రాప్ అవ్వకపోవచ్చు. ఒకసారైనా చూడొచ్చనే అభిప్రాయం కామన్ ఆడియన్స్ లో రావడంతో ఫుట్ ఫాల్స్ పెరుగుతున్నాయి. అయితే కాంతార చాప్టర్ 1 ప్రభావం లేదని కొట్టి పారేయడానికి లేదు. ఎందుకంటే ఫ్యామిలీ జనాలకు దీని రూపంలో ఇంకో ఛాయస్ దొరికింది.

# స్టార్ క్రికెటర్ సోదరి.. ‘బిగ్‌బాస్’లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ



బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ హోస్ట్‌గా ‘బిగ్‌బాస్ 19’ ఆగష్టులో మొదలైంది. హిందీలో కొనసాగుతున్న ఈ షో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంది. అయితే, ఈ షోలోకి భారత క్రికెటర్ అక్క వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇస్తున్నట్లు బాలీవుడ్‌లో వైరల్ అవుతుంది. ఈమేరకు సోషల్‌మీడియాలో పలు పోస్ట్‌లు కనిపిస్తున్నాయి. ఇండియన్ క్రికెటర్ దీపక్ చాహర్ సోదరి మాల్తీ చాహర్ హిందీ బిగ్‌బాస్-19లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది. ఆమె మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి బాలీవుడ్ పలు సినిమాల్లో కూడా నటించింది.

సోషల్‌మీడియాలో ఆమె కంటెంట్ క్రియేటర్‌గా కూడా రాణిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో మాల్తీకి సుమారు పది లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె 2014లో ఫెమినా మిస్ ఫోటోజెనిక్, మిస్ సుడోకు కిరీటాలను గెలుచుకుంది.

ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన ఈ బ్యూటీ 2018లో అనిల్ శర్మ దర్శకత్వం వహించిన బాలీవుడ్ చిత్రం జీనియస్ ద్వారా రూబీనా పాత్రను పోషించింది. అరవింద్ పాండే దర్శకత్వం వహించిన రొమాంటిక్ డ్రామా ఇష్క్ పాష్మినా (2022)లో ఒమిషా పాత్రను పోషించి తన నటనా నైపుణ్యాలను మరింతగా ప్రదర్శించింది. అనేక బ్రాండ్లకు ప్రచారకర్తగా కూడా ఆమె పనిచేస్తోంది. ఇన్‌స్టాలో గ్లామరస్ ఫొటోలు, ఫ్యాషన్ పోస్ట్‌లతో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. 2018లో ఐపీఎల్ మ్యాచ్‌లో మిస్టరీ గర్ల్‌గా ఫేమస్ అయ్యింది. ఆ తరువాత ఆమె దీపక్ చాహర్ సోదరి అని ప్రపంచానికి తెలిసింది.

# స్క్రిప్ట్ వినకుండానే సినిమా ఒప్పుకున్నా..



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబోలో రాబోతున్న భారీ బడ్జెట్ మూవీ ‘ఉస్తాద్ భగత్‌సింగ్’. ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా..రాశి ఖన్నా ఫొటోగ్రాఫర్ పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతుండగా.. ఇటీవల రాశిఖన్నా పాత్రకు సంబంధించిన షూటింగ్ కూడా పూర్తి అయినట్లు ప్రకటించింది. ఈ సినిమా ఈ ఏడాది చివరలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశిఖన్నా ఆసక్తికర విషయాలు వెల్లడించింది. “ఉస్తాద్ భగత్‌సింగ్ కోసం హరీష్ శంకర్ నాకు కాల్ చేసినప్పుడు నేను కథ వినకుండానే ఒకే చేశాను. పవన్ కళ్యాణ్ నటిస్తున్నారని చెప్పడంతో.. స్క్రిప్ట్ కూడా వద్దు అని చెప్పాను. ఉస్తాద్ భగత్‌సింగ్ కేవలం పవన్ కళ్యాణి గారి కోసమే చేశాను. చాలామందికి ఇండస్ట్రీకి వచ్చినప్పుడు ఆయనతో సినిమా చేయాలనే డ్రీమ్ ఉంటుంది. నాకు కూడా అలాగే ఏండేది. నేను ఈ మూవీ చేయడంతో నా డ్రీమ్ ఫుల్ ఫిల్ అయింది. నేను పవన్ కళ్యాణ్ గారి గురించి చాలా విన్నాను. ఆయన స్వాగ్ అనుకోకుండా ఉంది. నిజంగా పవన్ గారితో పని చేయటం అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఆయనంటే చాలా ఇష్టం.. విపరీతమైన నాలెడ్జ్ కలిగి ఉన్నారు. ఆడియన్స్ అంటూ చాలా ఇష్టం. కొంతమందికి సినిమాలు అంటే పిచ్చి ఉంటుంది.. కానీ పవన్ కళ్యాణి గారికి జనాలు అంటే పిచ్చి” అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# రాజు గారి గది 4 కూడా వచ్చేస్తోంది.. అయితే ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో అంటే!

తెలుగు ప్రేక్షకుల్ని భయపెట్టిన హారర్ ఫ్రాంచైజీ ‘రాజు గారి గది’ ఇప్పుడు మళ్లీ మెరుపులు మెరిపించేందుకు సిద్ధమవుతోంది. యాంకర్–డైరెక్టర్ ఓంకార్ ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఈ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు రాజు గారి గది 4: శ్రీచక్రం. తాజాగా విడుదలైన ఫస్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో కాళికా మాత ఉగ్రరూపంలో దర్శనం ఇవ్వగా, ఎర్రచీరలో ఉన్న ఓ మహిళ దేవీ వైపు నడుచుకుంటూ వెళ్తుండటం హారర్, మిస్టికల్ ఎలిమెంట్స్‌ను సూచిస్తోంది. పోస్టర్‌కు జత చేసిన A Divine Horror Begins ట్యాగ్ లైన్ ఆసక్తి రేపుతుంది. ఈసారి కథా నేపథ్యం పూర్తిగా భక్తి, భయాల మిశ్రమంగా ఉండనుంది. ‘కాళికాపురం’ అనే ఊరిలోని కాళికా మాత ఆలయం, శ్రీచక్రం మహిమ, భక్తి వల్ల మేల్కొనే అమ్మవారు వంటి అంశాలతో హారర్, థ్రిల్లర్, కామెడీని మిక్స్ చేస్తూ ఓ కొత్త డైవైన్ యూనివర్స్‌ను నిర్మించనున్నట్టు చిత్రబృందం వెల్లడించింది. రాజు గారి గది హిట్ కావడంతో దానికి సీక్వెల్స్ చేస్తూ వస్తున్నారు ఓంకార్. ఇప్పటికే రాజు గారి గది2, రాజు గారి గది3 చిత్రాలు హిట్ కావడంతో రాజు గారి గది4 కు శ్రీకారం చుట్టారు. ‘రాజు గారి గది 4: శ్రీచక్రం’ సినిమా 2026 దసరా సందర్భంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రారంభ దశలో ఉన్న స్క్రిప్ట్ వర్క్ పూర్తైన తర్వాత షూటింగ్ మొదలవుతుంది. 2015లో వచ్చిన ‘రాజు గారి గది’ బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని నమోదు చేయగా, 2017లో ‘రాజు గారి గది 2’, 2019లో ‘రాజు గారి గది 3’ ప్రేక్షకులను అంతగా అలరించకలేకపోయాయి. అందుకే ఓంకార్ గ్యాప్ తీసుకుని మళ్లీ ఈ కొత్త కాన్సెప్ట్‌తో తిరిగి వస్తున్నారు. భక్తి, హారర్, థ్రిల్లర్ మేళవింపుతో ‘శ్రీచక్రం’ కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. క్యాస్టింగ్‌కి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది.